

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 11, ఆగస్టు 2024 16 పేజీలు




16లో..

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు క్రీడల పోటీలు

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని క్రీడలపోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులకు, పాత్రికేయులకు క్రీడలపోటీలు మండల, జిల్లాస్థాయిలలో నిర్వహిస్తున్నందున అందరూ ఉత్సాహంగా పాల్గొని పండుగ వాతావరణం కల్పించాలన్నారు.

# అమ్మను మరిచావా ఆద్యా



2 లో..



నాన్నా నేనొస్తానంటూ పైలోకాలకు పయనం

తండ్రి వేదన చూడలేక తల్లడిల్లిన పసిహృదయం

ఆద్యా అంగీకారం మేరకే ఆత్మహత్యా ఘాతుకం?

హృదయాలను పిండేస్తున్న యువ జర్నలిస్ట్ యోగి ఉదంతం

**వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త :** తోటివారు కష్టాల్లో ఉంటే కదిలిపోయే ఆ కలం తన కష్టాలను మాత్రం తీర్చలేకపోయింది. ప్రజా సమస్యలపై గొంతెత్తే ఆగళం తన సమస్యను ఎవరికీ చెప్పకోలేక మూగబోయింది. మూడు పదుల వయసులో నిఖార్సయిన జర్నలిజానికి నిలువుటద్దంగా నిలిచిన యువ జర్నలిస్ట్ యోగి ఆత్మహత్య అందరిని దిగ్భ్రాంతికి గురిచేయగా తనతోపాటు తన తొమ్మిదేళ్ల కూతురు ఆద్యా కూడా ఆత్మహత్యకు పాల్పడటం హృదయమున్న ప్రతి ఒక్కరినీ కలిచివేస్తుంది. ఆర్థిక ఇబ్బందులవల్ల కుటుంబాన్ని కూడా పోషించుకోలేక పోతున్నానన్న వేదనతో జర్నలిస్ట్ యోగి ఆత్మహత్యకు పూనుకోగా "నేనూ వస్తా నాన్నా" అంటూ ఆ చిన్నారి తల్లి కూడా చావుకు సిద్దపడటం కన్నీళ్లను తెప్పిస్తోంది. "అమ్మను మరిచావా ఆద్యా" అంటూ బంధువుల రోదనలు అందరి హృదయాలు బరువెక్కించాయి.

యుగంధర్‌రెడ్డి అలియాస్ యోగి (38) ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ పేరు తెలియని ప్రముఖులు ఉండరు. ముప్పైఏళ్ల వయస్సులో జర్నలిజంలో అడుగుపెట్టిన యోగి ప్రజల గొతుకగా దూసుకుపోతూ అందరి మన్ననలు అందుకున్నాడు. ఆయనకు భార్య స్వప్న, కూతురు ఆద్యా రెడ్డి (9) ఉన్నారు. కాగా ఓ యూట్యూబ్ ఛానల్లో ప్రతినిధిగా పనిచేస్తున్న యోగి ఇటీవలే ఆ ఛానల్‌కు దూరమయ్యాడు. ఈ క్రమంలో కొద్ది రోజుల కిందట హనుమకొండ బాల సముద్రంలోని ఏకశిలా పార్కు ఎదురుగా ఇంట్లో రూమ్ అద్దెకు తీసుకోని తను సొంతంగా ఆఫీస్ రన్ చేస్తున్నాడు.

# నిబంధనలకు పాతర..




2 లో..

వివాదాలకు కేరాఫ్‌గా మారిన రోహిణి ఆసుపత్రి

గతంలో ఫైర్ సేఫ్టీ లేక ఇద్దరు రోగులు దుర్మరణం

పలువురు గాయాలపాలైన వైనం

రాజకీయ పలుకుబడి, అధికారుల అండదండాలతో యాజమాన్యం ఇష్టారాజ్యం

డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల చేతివాటం

హన్మకొండ అడ్డాగా కొనసాగుతున్న మెడికల్ మాఫియా

**హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:** ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు పెద్దలు పేదల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన పాలకవర్గాలు ఎన్నో నిబంధనలతో కార్పొరేట్ స్థాయి ఆసుపత్రుల యజమాన్యాలకు ఆదేశాలు ఇస్తున్నప్పటికీ ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు ఏమాత్రం నిబంధనలు పాటించకుండా తమ ఇష్టారాజ్యాంగా రోగులను నిలువు దోపిడి చేస్తున్నారు. హన్మకొండ నగరం అడ్డాగా చేసుకొని ఈ మెడికల్ మాఫియా కాలం చెల్లిన మందులతో పాటు నకిలీ మందులను ..

మద్యం కృత్రిమ కొరత సృష్టిస్తున్న

# సిండికేట్ వైన్‌షాపులు

ఆబ్కారీ మద్యం మొత్తం బెల్టుషాపులకే

పట్టిపట్టనట్లు అబ్కారీ, విజిలెన్స్ శాఖ

వైన్‌షాపుల సిండికేట్ నడిపించేది మాత్రం పేరుమోసిన లిక్కర్‌డాన్

9లో..




# అమ్మను మరిచావా ఆద్యా



మొదటి పేజీ తరువాయి

నక్కలగుట్టలోని ఓ ప్రైవేట్ స్కూల్లో నాలుగో తరగతి చదువుతున్న తన కూతురు ఆద్యాను శుక్రవారం ఉదయం యోగి బయటకు తీసుకుని వెళ్లాడు. సాయంత్రమైనా ఇంటికి చేరకపోవడంతో స్వప్న వారికి చాలాసార్లుఫోన్ ట్రై చేసింది. కానీ లిఫ్ట్ చేయకపోవడంతో స్వప్న యోగితో కలిసి ఉండే మిత్రులకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చింది. ఆ తరువాత సాయంత్రం సమయంలో ఆఫీస్‌కు వెళ్లినట్టు తెలుసుకుని అక్కడికి వెళ్లిచూడగా, అప్పటికే ఆఫీస్‌కు డోర్ వేసి కనిపించింది. కిటికీలోంచి చూడటంతో యోగి, మరో వైపు ఆద్యా చీరకు ఉరి వేసుకొని కనిపించడంతో వాళ్లంతా ఒక్కసారిగా షాక్ అయ్యారు. వెంటనే తలుపులు తొలగించి యోగి, ఆద్యాను కిందికి దించి చూడగా అప్పటికే యోగి ప్రాణాలు కోల్పోయి కనిపించాడు. ఆద్యా కొన ఊపిరితో ఉన్నట్లు గ్రహించి, హుటాహుటిన బాలసముద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన డాక్టర్లు చిన్నారి కూడా మరణించినట్లు నిర్ధారించారు. కాగా ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆత్మహత్యకు పూనుకున్న యోగి ఈ విషయం తన కూతురుతో చర్చించి ఉంటారని విచారణ అధికారులు భావిస్తున్నారు. తన ప్రాణంగా చూసుకునే తన కూతురు ఆద్యా (9)ను తండ్రి యోగి తన చేజేతులారా ఉరి వేయలేదని, ఆత్మహత్యకు సంబంధించి ఇద్దరూ చర్చించుకున్నాకే తాను లేని ప్రపంచంలో తన కూతురు ఉండలేదని భావించి ఇద్దరూ కలిసే ఈ ఘాతుకానికి పాల్పడినట్లు కనిపిస్తోంది. అయితే తండ్రి చేయి పట్టుకొని బజారుకు వెళ్లినంత సులువుగా నాన్నా నేనొస్తానంటూ పైలోకాలకు పయనమై పోయిన ఆద్యా మరణం అందరినీ కలిచివేస్తుంది.

# నిబంధనలకు పాతర..

మొదటి పేజీ తరువాయి

విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్న పట్టించుకున్న నాథుడే కరువయ్యాడని ఓరుగల్లు నగర వాసులు ఆరోపిస్తున్నారు. ఇటీవలనే హన్మకొండ నగరంలోని రోహిణి ఆసుపత్రిలో కాలం చెల్లిన మందులు విక్రయించడం ఫార్మసీలో నకిలీ మందులు దొరకడం ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. గతంలో కూడా రోహిణి ఆసుపత్రి యాజమాన్యం నిబంధనలకు పాతర వేసి వివాదాలకు కేరాఫ్‌గా మారింది. గతంలో ఫైర్ సేఫ్టీలేక ఆపరేషన్ థియేటర్‌లో షాట్ సర్క్యూట్ జరగడంతో గ్యాస్ సిలెండర్లు పేలి ఇద్దరు రోగులు దుర్మరణం పాలయ్యారు. ఆ వార్డులో చికిత్స పొందుతున్న పదుల సంఖ్యలో రోగులు గాయాల పాలైనారు. గతంలో అనేక వైద్యం కోసం వచ్చిన రోగులు వైద్యం విక్రయించి సైతం మరణించడం మృతుల బంధువులు ఆసుపత్రి యాజమాన్యంపై దుమ్మెత్తి పోయడం లాంటి సంఘటనలు గతంలో కోకొల్లలుగా జరిగాయి. ఓరుగల్లు నగరంలోని హన్మకొండ, వరంగల్, కాజీపేట ట్రైసిటీలోని కార్పొరేషన్ ఆసుపత్రుల్లో ప్రతి రోజు ఏదో ఒక రోగి మృతిచెందడం వారి బంధువులు ఆసుపత్రులపైన దాడులు చేయడం శరామామూలే అయినప్పటికి లక్షలు ఖర్చు పెట్టిన రోగి బ్రతుకుతాడో లేదో అన్న ఆందోళనలో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇదిలా ఉండగా నగరంలో ఎలాంటి అనుమతులు లేకుండా సర్టిఫికేట్స్ లేకుండా అర్హత లేని వారు పుట్టగొడుగుల్లా ఆసుపత్రును పెట్టుకొని వైద్యంపై కోట్లు గడిస్తున్నప్పటికి తనిఖీలు చేయాల్సిన అధికారులు గుమ్మున ఉండటం పట్ల తీవ్ర విమర్శలు వెలువడుతున్నాయి. అనేక కార్పొరేట్, ప్రైవేటు ఆసుపత్రుల్లో గుట్టుగా అబార్షన్లు సైతం చేస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న సంఘటనలు చాలా ఉన్నాయి. అవసరానికి మించి రక్త పరీక్షలు రాస్తూ ల్యాబ్‌ల వారు, ఫార్మసీల వారు స్కానింగ్ సెంటర్లు రోగులను పరీక్షల పేరా నిలువు దోపిడి చేస్తూ లక్షలు దండుకుంటున్నారు. వైద్యులు సైతం అవసరం లేని టెస్టులు రాస్తూ పేద రోగుల రక్తాన్ని జనగల్గా పీక్కుతింటున్నప్పటికి ప్రతి నిత్యం తనిఖీ చేయాల్సిన డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు వారి క్రింది స్థాయి సిబ్బంది నెల నెల మామూళ్ల మత్తులో ఊగిసలాడుతున్నారని తూతూమంత్రంగా తనిఖీలు నిర్వహించి అటు అధికారులు లబ్ధిపొందడంతోపాటు ఇటు యాజమాన్యాలు కోట్ల రూపాయలు అక్రమార్జనకు ఒడిగడుతున్నారని నగర ప్రజలు మండిపడుతున్నారు. వర్షాకాలం ప్రారంభం నుండి ప్రజలకు సీజనల్ వ్యాధులు ప్రబలుతుండటంతో నగరంలోని వందలాది కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉసికె చల్లుతే రాలనంత జనంతో ఆసుపత్రులన్ని కిటకిటలాడుతున్నాయి. ఇదే అదునుగా భావించిన ఆసుపత్రి యాజమాన్యాలు లక్షల కొద్ది పేషెంట్ల దగ్గర బిల్లుల పేర దండుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రతి ఆసుపత్రిలో ఫైర్ సేఫ్టీతో పాటు నిబంధనలు పాటిస్తున్నారా లేదా అని ఉన్నతాధికారులతో పాటు జిల్లా కలెక్టర్ సైతం తనిఖీలు నిర్వహించాలని నెల, నెల మామూళ్ళ తీసుకుంటున్న డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్లపై సైతం చర్యలు తీసుకోవాలని ఇటీవలనే రోహిణి ఆసుపత్రిలో జరిగిన సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టి ఆసుపత్రి యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు గైకొనాలని ఓరుగల్లు ప్రజలు కోరుతున్నారు.

# నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు

### ప్రైవేట్ కంపెనీలను నమ్మి రైతులు మోసపోవద్దు

### గత ప్రభుత్వం విత్తనాభివృద్ధి సంస్థను నిర్లక్ష్యం చేసింది

### రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకేట అన్వేష్‌రెడ్డి

**ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**

నాణ్యమైన విత్తనాల ద్వారానే అధిక దిగుబడులు వస్తాయని రైతులకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయడమే లక్ష్యంగా విత్తన అభివృద్ధి సంస్థ పనిచేస్తుందని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకేట అన్వేష్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన ఖమ్మంలోని ఇతర విత్తన అభివృద్ధి సంస్థ కార్యాలయంలో రైతులతో రైతు నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సరైన సమయంలో విత్తనాలు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రైవేట్ కంపెనీలను నమ్మి అన్నదాతలు మోసపోవద్దని ఆయన సూచించారు. విత్తన అభివృద్ధి సంస్థ ద్వారా తీసుకున్న విత్తనాలు సరిగా మొలకెత్తకపోయినా ఏదైనా సమస్య తలెత్తినా దానికి ప్రభుత్వం జవాబుదారీగా ఉంటుందని రైతులను ఆదుకుంటుందని అదే ప్రైవేటు సంస్థ అయితే రైతులను ఇబ్బంది పెడుతుందని అభిప్రాయపడ్డారు. రైతులు విత్తన అభివృద్ధి కార్పొరేషన్‌ను తమ కుటుంబంలో చూసుకున్నారని ఇకపై కూడా అదే సహకారాన్ని అందించాలని ఆయన కోరారు. రైతులు వరి పంట మాత్రమే కాకుండా తృణదాన్యాల పండించడంపై కూడా దృష్టి సారించాలని ఆయన సూచించారు. తృణధాన్యాలకు సంబంధించిన విత్తనాలను కూడా తమ సంస్థ సరఫరా చేస్తుందని తెలిపారు. వ్యవసాయ సీజన్‌లో సాగుకు నెల రోజుల ముందే వ్యవసాయ అధికారులు రైతులను కలుసుకొని ఏ నెలలో ఏ విత్తనాలు వేస్తే బాగుంటుందో సూచించాలని ఆయన వ్యవసాయశాఖ అధికారులకు సూచించారు. విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ ఖమ్మం వచ్చిన సందర్భంగా తొలుత ఆయనకు కిసాన్ కాంగ్రెస్ నాయకుడు మొక్కల శేఖర గౌడ్ నాయకత్వంలో ఘన స్వాగతం లభించింది.

**– గత ప్రభుత్వం విత్తనాభివృద్ధి సంస్థను నిర్లక్ష్యం చేసింది –**

గత ప్రభుత్వం విత్తనాభివృద్ధి సంస్థను తీవ్ర నిర్లక్ష్యానికి గురి చేసిందని ఆయన ఆరోపించారు. రైతు ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అయినా తమ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు అన్ని విధాలుగా సేవలు అందుతాయని ఆయన అన్నారు.



**– ఆగస్టు 15న సీఎం సభను విజయవంతం చేయండి –**

ఆగస్టు 15 దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజే రైతులను రుణ విముక్తులను చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. ఆ రోజు వైరాలో రుణ విముక్తి భారీ బహిరంగ సభ వైరాలో జరగనుందని ఆ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. రుణమాఫీ విషయంలో రేషన్‌కార్డు లేని వారికి రాదని అపోహలు ఉన్నాయని ఆగస్టు 15 తర్వాత లోపాలను సరిచేసి అందరికి రైతు రుణమాఫీ అందే విధంగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ప్రొడక్షన్ మేనేజర్ సంధ్యారాణి, మార్కెటింగ్ మేనేజర్ ఆదినారాయణరెడ్డి, క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ వినయ్, ఖమ్మం జిల్లా విత్తనాభివృద్ధి సంస్థ ఆర్ఎం ఎన్.భిక్షం, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బాలాజీ నాయక్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొక్క శేఖర్ గౌడ్, జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొంటెముక్కల నాగేశ్వరరావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడు మంగతం గంగరాజు యాదవ్, నాయకులు జెర్రిపోతుల అంజని, బచ్చలికూర నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

# మదర్స్‌ల్యాండ్ హైస్కూల్‌లో ఘనంగా బోనాల సంబరాలు



**నర్సంపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త**

పట్టణంలోని మదర్స్ ల్యాండ్ హైస్కూల్‌లో ఘనంగా బోనాల సంబరాల వేడుకలు శనివారం నిర్వహించినట్లు పాఠశాల చైర్మన్ పాషికంటి రమేష్ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా తయారు చేసిన బోనాలతో పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రమేష్ మాట్లాడుతూ మన తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థుల్లో మేల్కొల్పడమే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. విద్యార్థులు చదువులు, ఆటలతో పాటు ఆచార్య సంస్కృతుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు బోనాలతో పలు వేశాదారణలతో, ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పాసికంటి నవిత, పద్మ, రూప, అనిత, సంధ్య, మంజుల, సరిత, దామోదర్, సుధాకర్, కిరణ్‌లు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం పచ్చదనం విజయవంతం చేయాలి : నగర మేయర్



**కార్పొరేషన్, ఆగస్టు 10, ప్రభాతవార్త:**

నగరంలోని 26వ డివిజన్ సుగ్గలవారితోటలో పచ్చదనాన్ని పెంపొందించడానికి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి శనివారం చేపట్టినారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేలా ప్రజలు భాగస్వామ్యం అయ్యి నగరంలోని అన్ని డివిజన్లలో ఆహ్లాదం కలిగించేలా కృషి చేయాలన్నారు. డివిజన్‌లో ప్రతి ఇంటికి రెండు పూల మొక్కలను ఇవ్వటం జరిగింది. కరెంటు తీగల కింద పూల మొక్కలను నాటాలని సూచించారు. నాటిన ప్రతి మొక్కను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ పునుకొల్లు రామబ్రహ్మం, ఎన్విరాన్మెంట్ ఏఈ శ్రీనివాస్, జవాన్ రాజు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్ అమలు చేయాలి

### ఆర్‌సియం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్

### కలెక్టరేట్ వద్ద క్యాథలిక్‌ల ధర్నా

**ఖమ్మం కల్చరల్, ఆగస్టు 10, ప్రభాతవార్త:**

దళిత క్రైస్తవులకు, దళిత ముస్లింలకు ఎస్సీ రిజర్వేషన్ తక్షణమే అమలు చేయాలని ఖమ్మం పీఠం ఆర్‌సియం బిషప్ సగిలి ప్రకాష్ శనివారం ప్రభుత్వాన్ని కోరారు. ఖమ్మం మేత్రాసనం ఆధ్వర్యంలో శనివారం స్థానిక కొత్త కలెక్టరేట్ వద్ద క్యాథలిక్‌ల నిరసన ప్రార్థన కార్యక్ర మంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశ వ్యాప్తంగా కేథలిక్‌ల నిరసన ప్రార్థన పిలుపులో భాగంగా ఖమ్మం కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో రెండు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి క్యాథలిక్‌లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ దళిత క్రైస్తవుల పట్ల వివక్ష కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్సీ కొమ్ము అంటోనీ, ఫాదర్ తప్పెట్ల శౌరి, ఫాదర్ జోజి రెడ్డి, ఫాదర్ బత్తుల జయరాజు, సిస్టర్ సుందరి, లేటు కమిటీ బాధ్యులు యం.ప్రసాద్,కొమ్ము ప్రసాద్,పిల్లి సుందరి తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక జెడ్పీ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి ఖమ్మం పీఠం మేత్రాసనం బిషప్ డాక్టర్ సగిలి ప్రకా ష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్యాథలిక్‌లు ర్యాలీ నిర్వహించి కొత్త కలెక్టరేట్ వద్ద ఉన్న ధర్నాచౌక్‌లో దళిత క్రైస్తవులకు, దళిత ముస్లింలకు ఎస్సీ రిజర్వేషన్ అమలు చేయాలని నిరసన ప్రార్థనతో ధర్నా నిర్వహించారు.

# బోనాల పండుగకు సిద్ధమైన ఆలయాలు

## పలు గ్రామాలలో నేడు ముత్యాలమ్మ బోనాలు

*గూడూరు, ఆగస్టు 10, ప్రభాతవార్త*

తెలంగాణ ప్రాంతంలో ఆషాఢ, శ్రావణ మాసాల్లో బోనాల ఉత్సవాలు జరుపుకోవడం సనాతన సాంప్రదాయంగా వస్తున్నది. ప్రధానంగా ఆషాఢ మాసం మొత్తం హైదరాబాద్‌లో ఈ వేడుకలు ఘనంగా జరుపుకునే విషయం తెలిసిందే. కాగా శ్రావణ మాసంలో హైదారాబాదేతర తెలంగాణా ప్రాంతాల్లో ఈ బోనాల ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటారు. ఈనెల 5 నుండే పవిత్ర శ్రావణమాసం ఆరంభం కాగా ఈ ఆదివారం బోనాల పండుగలు చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఈనెల 11న (ఆదివారం) ముత్యాలమ్మ తల్లులకు బోనాలు సమర్పించేందుకు ఆయా గ్రామాల్లో అమ్మవార్ల ఆలయాలను ఈ వేడుకలకు సిద్ధం చేసారు. ముత్యాలమ్మతల్లి ఆలయాలకు రంగులు వేసి ప్రాంగణాలను శుభ్రం చేసి సిద్ధం చేస్తున్నారు. సాంప్రదాయం ప్రకారం ఆదివారం ఉదయం నుండే ఈ వేడుక సందడి ప్రారంభమవుతుంది. ఒకరోజు ముందే (శనివారం)అమ్మవారికి ప్రత్యేకంగా నైవేద్యం (బోనం) చేసి సమర్పించేందుకు పూజారులుగా వ్యవహరించే కుటుంబాల వారు ఇంటింటికి తిరిగి ప్రసాదం తయారికి అవసరమైన బియ్యం, పప్పులు, కూరగాయలు, నూనె తదితరాలను సేకరించారు. వాటితో గ్రామస్తులందరి పక్షాన తొలి బోనంగా అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు చేస్తారు. ఆ తర్వాత విశ్వబ్రాహ్మణ కుటుంబాలు అమ్మవారికి బోనాలు, నూతన వస్త్రాలు సమర్పిస్తారు. అదేరోజు సాయంత్రం ప్రతి ఇంటి నుండి బోనంతో మహిళలు బయలు దేరి ఊరేగింపుగా ముత్యాలమ్మ ఆలయాలకు చేరుకొని అమ్మవారికి ఆ బోనాలు సమర్పిస్తారు. మొక్కులుంటే చెల్లించుకుంటారు. బోనాల వేడుకకు గూడూరు మండల కేంద్రంలోని ముత్యాలమ్మ తల్లుల ఆలయాలను



కూడా వేడుకలకు సిద్ధం చేసారు. చంద్రుగూడెం, గూడూరు, గొల్లగూడెం, వడ్డెరగూడెం ఆవాస ప్రాంతాల్లో ముత్యాలమ్మ తల్లుల ఆలయాలు ఉన్నాయి. వాటికి రంగులు వేయించడంతో పాటు ప్రాంగణాలన్నింటినీ శుభ్రం చేయించారు. కాగా పంచాయతికి ప్రస్తుతం పాలకవర్గం అందుబాటులో లేని కారణంగా ఆర్థికి పరంగా సహకరించేందుకు తాజా మాజీ సర్పంచ్‌తో పాటు ఓ వార్డు సభ్యుడు కూడా తమ వంతు భాగస్వామ్యం తీసుకున్నారు. ఆలయాల ప్రాంగణాలను పంచాయతి కార్మికులు మూడు రోజులుగా కృషి చేసి శుభ్రం చేసారు. గ్రామపంచాయతి పరిధిలో బోనాల వేడుక నిర్వహణకు దాదాపు రూ.1.50 లక్షలు వ్యయం కానున్న క్రమంలో తాను ఆ వ్యయాన్ని భరిస్తున్నట్లు తాజా మాజీ సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్ వెల్లడించగా తాను కూడా కొంత వ్యయాన్ని భరిస్తున్నట్లు తాజా మాజీ వార్డు సభ్యుడు వాంకుడోతు కొమ్మాలు తెలిపారు. మొత్తానికి ఈసారి బోనాల వేడుకలు గూడూరులో తాజా మాజీ ప్రజాప్రతినిధుల సహకారంతో పూర్తి కానున్నాయి.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

# సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలి

*కేసముద్రం, ఆగస్టు 10, ప్రభాతవార్త*



ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కోకన్వీనర్ గుగులోతు సూర్యప్రకాష్, మండల ఇంచార్జి బానోతు సింహాద్రి కోరారు. మండలంలోని వివిధ వసతిగృహాలను శనివారం ఎస్ఎఫ్ఐ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థుల మెస్, కాస్మోటిక్స్ చారీజ్జలు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసారు. విద్యారంగానికి బడ్జెట్‌లో 30శాతం నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చరణ్, అరుణ్, తిలక్, పవన్, విగ్నేష్ పాల్గొన్నారు.

# గుడుంబా బాధితులకు పోలీస్ శాఖ చేయూత

## గుడుంబా బాధితులకు పోలీస్ శాఖ చేయూత

## ఉపాధి కల్పన కై తోపుడు బండ్లు,కుట్టు మిషన్లు పంపిణీ

## గుడుంబా రహితజిల్లా గా మార్చాలి

## ప్రజల వద్ద కే పోలీస్ శాఖ : ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్(ఐపీఎస్)

*కొత్తగూడ ఆగస్టు 10 ప్రభాతవార్త*

గుడుంబా బారిన పడిన భర్తలను కోల్పయిన మహిళల కుటుంబాలకు మహబుబాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్(ఐపీఎస్) చేయుతను కల్పిస్తూ శనివారం మండల కేంద్రంలో ని రైతు వేదికలో గూడూరు, గంగారం, కొత్తగూడ మండలాల్లో మహమ్మారి గుడుంబా కు అలవాటు పడి కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉండాల్సిన యజమాని నాటు సారా మహమ్మారిఉచ్చులో పడి ప్రాణాలు కోల్పోయిన యజమానినీ నమ్ముకొని ఉన్న కుటుంబాల జీవితాలు చిన్న బిన్నం కాకుండా వారి జీవితాలలో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సధీర్ రాంనాథ్ కేకన్(ఐపీఎస్) ఆధ్వర్యంలో డీఎస్పీ తిరుపతిరావు చేతుల మాదుగా గుడుంబా బాధిత కుటుంబాలకు తోపుడు బండ్లు,కుట్టు మిషన్లు పంపిణీ చేశారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ గుడుంబా ఉచ్చులో పడి అమ్మలు,అక్కలు,చెల్లెలు అనాధలై ఏ ఆధారం లేకుండా అవస్థలుపడుతున్నారని అన్నారు.గుడుంబా వల్లా నష్ట పోయిన వారు మిగతా వారికి గుడుంబా దుస్పభావాల పై అవగాహన కలిగించాలని సూచించారు.పోలీసు కళాబృందాలతో గ్రామాల్లో మారుమూల ప్రాంతాలలో సైతం అవగాహన కార్యక్రమాలు నిర్వహించి చైతన్యం కల్పిస్తున్నామని అన్నారు.జిల్లా వ్యాప్తంగా గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి సుమారు 1 కోటి 60 లక్షల విలువ ఉన్న గుడుంబా,బెల్లం పానకం,ద్వంసం చేశామని అన్నారు.పోలీస్ దాడులవల్ల కొంత మేరకు గుడుంబా నిర్మూలించడం జరిగిందని అన్నారు.అంతే కాక ప్రజల్లో అవగాహన




కల్పించాలనే ఉద్దేశంతో గ్రామాల్లో తిరిగి అవగాహన కల్పిస్తున్నాం అన్నారు.గంజాయి మత్తులో యువత పడొద్దని,యువత చెడుమార్గంలో నడవకుండా భవిష్యత్తు కు బంగారు బాట వేసుకొని గ్రామాలను మంచి మార్గంలో నడిపించాలని అన్నారు.మహబూబాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు.ఏజెన్సీ మారుమూల ప్రజలు అనారోగ్యంతో ఉన్నప్పుడు కనీస వైద్యం తెలియని ఆర్ఎంపీ ల వద్ద వైద్యం చేయించుకొని ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు.గ్రామాల్లో మూడనమ్మకాలు నమ్మి మోసపోవద్దని అన్నారు.ప్రోజెక్టర్ ద్వారా గంజాయి,గుట్కా,గుడుంబా వల్ల జరిగే నష్టాల పై మీడియో క్లిప్పులు చూపించి అవగాహన కల్పించారు.భర్తను కోల్పోయిన అవస్థలు పడుతున్న బాదితులకు కుట్టుమిషన్లు,తోపుడు బండ్లను మరియు కార్యక్రమంలో పాల్గొన్న అందరికి మహిళలకు చీరలు పంపిణీ చేశారు.మహిళలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ తిరుపతిరావు,గూడూరు సీఐ బాబురావు,బయ్యారం ఎస్సై రవి, గూడరు ఎస్సై గిరిధర్ రెడ్డి, కొత్తగూడ ఎస్సై కుశకుమార్, గంగారం ఎస్సై రవికుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేసముద్రంలో శివశంకర్ జయంతి

*కేసముద్రం, ఆగస్టు 10, ప్రభాతవార్త*



మాజీ కేంద్ర న్యాయశాఖ మంత్రి, బిసి రిజర్వేషన్ల సాధకుడు దివంగత పుంజాల శివశంకర్ 95వ జయంతిని మున్నూరుకాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం కేసముద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శివశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న బిసి సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ చందా గోపి మాట్లాడుతూ శివశంకర్ కృషి ఫలితంగానే బిసిలలో వర్గీకరణ సాధ్యవమైందన్నారు. ఆయన చొరవతో 1969లో బిసిల అభివృద్ధికి అనంతరామన్ కమీషన్ ఏర్పాటైందని, దీని ద్వారా 30శాతం రిజర్వేషన్‌ను సూచిస్తే దీనిని కొన్ని ఆధిపత్య కులాలు వ్యతిరేకించిన క్రమంలో సుప్రీంకోర్టు ద్వారా పోరాడి సాధించుకోవడం జరిగిందన్నారు. శివశంకర్ ఆశయాలను నేటి తరంతో పాటు భవిష్యత్ తరాలు కూడా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కమటం స్వామి, సింగంశెట్టి ఏకాంతం, రావుల మురళి, దామరకొండ ప్రవీణ్‌కుమార్, లక్కాకుల సత్యనారాయణ, ముత్యాల శివకుమార్, కమటం పెద్ద కుమారస్వామి, బనిశెట్టి వెంకటేష్, గుంజపొడుగు కొమ్మన్న, దల్వాయి శ్రీనివాస్, పిన్ని రాము పాల్గొన్నారు.

# పోలీసు క్రీడోత్సవాలు ప్రారంభించిన ఎస్పీ

*గూడూరు/కొత్తగూడ ఆగస్టు 10 ప్రభాతవార్త*

గ్రామీణ ప్రాంతాల్లో యువత క్రీడా స్ఫూర్తి పెంపొందించుకోవాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ కోరారు. గూడూరు, కొత్తగూడ మండల కేంద్రాల్లో శనివారం ఆయన పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ క్రీడోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యువత గంజాయి లాంటి మత్తుపదార్థాల బారిన పడి భవిషత్తు నాశనం చేసుకోవద్దని అన్నారు. త్వరలో నిరుద్యోగ యువత కోసం జాబ్ మోళా నిర్వహించనున్నామని, అర్హత కలిగిన యువతి యువకులు పాల్గొనవచ్చని అన్నారు. డ్రాయింగ్ కాంపిటేషన్ చిత్రాలేకణం నిర్వహించడం జరుగుతుందని ఈ పోటీలో పాల్గొని తెలిపిప అంశాలపై స్కూల్ విద్యార్థులు చిత్రాలు వేసి దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో సమర్పించాలని తెలిపారు. పాఠశాల విద్యార్థులు సైబర్ క్రైమ్ షీ టీమ్స్ నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కొత్తగూడలో ఏకలవ్య విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. అలాగే నృత్యం చేసిన ఏకలవ్య విద్యార్థినిలను ఎస్పీ మెచ్చుకున్నారు. అనంతరం వాలీబాల్ క్రీడా కారులను పరిచయం చేసుకొని టాస్ వేసి అటను ప్రారంభించారు. అక్కడి నుండి గూడూరుకు చేరుకున్న ఎస్పీ పోలీస్‌స్టేషన్



ఎదురుగా ఉన్న మైదానంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ క్రీడలను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ తిరుపతిరావు, గూడూరు సీఐ బాబురావు, బయ్యారం, గూడూరు, కొత్తగూడ, గంగారం ఎస్ఐలు రవి, గిరిధర్ రెడ్డి, కుశకుమార్, రవికుమార్, సిబ్బంది, పిడిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశాన్ని దోచేస్తున్న కార్పోరేట్స్ దేశం విడిచి వెళ్ళండి

**-తెలంగాణ రైతు సంఘం**
**వ్యవసాయ కార్మిక సంఘం**
**ఆదివాసి గిరిజన సంఘం**
**డిమాండ్**
**-కేంద్ర బడ్జెట్‌ను సవరించి**
**వ్యవసాయ రంగానికి అధిక**
**నిధులు కేటాయించాలి**



మహాముత్తారం, ఆగష్టు 10, ప్రభాతవార్త

దేశాన్ని దోపిడి చేస్తున్న కార్పొరేట్స్ విదేశీ కార్పొరేటర్స్ దేశం విడిచి వెళ్లాలని క్విట్ ఇండియా స్ఫూర్తితో జయశంకర్ జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ మాట్లాడుతూ...భారతదేశంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ బడా పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చే విధంగా పాలన కొనసాగిస్తున్నారు. వారు విమర్శించారు. దేశంలో కార్మికులు పోరాటం ద్వారా సాధిస్తున్న కార్మిక హక్కులను చట్టాలను రద్దుచేసి కార్మిక హక్కులను చట్టాలను రద్దుచేసి కార్మిక కోడ్లను తీసుకురావడం దుర్మార్గమని వాటిని రద్దు చేయాలని కేంద్ర బడ్జెట్లో సైతం ప్రజలకు కార్మికులకు రైతులకు అనుకూలంగా లేనందున బడ్జెట్లో సవరించి రైతాంగానికి వ్యవసాయ కూలీలకు కార్మికులకు ప్రజానీకానికి లాభం చేకూరు విధంగా బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విదేశీ కార్పొరేట్లకు ఐదు శాతం పన్నురాయితీ కల్పించడం దుర్మార్గమని దానిని వెంటనే ఉపసంహరించుకోవాలని వారి డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగంలోని పరిశోధనలకు ప్రభుత్వము తప్పుకొని బహుళ జాతి కంపెనీలైన సిన్జెంటా బేర్ అమెజాన్ తదితర కంపెనీలతో ఐసిఏఆర్ ఒప్పందం చేసుకోవడం దుర్మార్గమని తక్షణమే ఐసిఏఆర్ ఒప్పందాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతులు పండించిన అన్ని పంటలకు మద్దతు ధరలు నిర్ణయించి పార్లమెంట్లో చట్టం చేయాలని వారు డిమాండ్ దేశవ్యాప్తంగా రైతాంగానికి ఉన్న అన్ని రకాల వ్యవసాయ రుణాలను ఏకకాలంలో రద్దుచేసి రైతులని రుణ విముక్తులు చేయాలని వారు కోరారు. స్వామినాథను కమిటీ సిఫార్సుల పరంగా మద్దతు ధరలు నిర్ణయించి చట్టం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సౌర చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని మోటర్లకు మీటర్లు పెట్టే విధానాన్ని విరమించు కోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల్ని ప్రైవేటు పరం చేయకుండా ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని రైల్వే, ఓడరేవులు, విమానాశ్రయాలు, రోడ్లు మొదలగు వాటిని కార్పొరేట్ గుత్త సంస్థలకు అప్పజెప్పడం మానుకొని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని ప్రైవేట్ కంపెనీలో సైతం ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోలం చిన్న రాజేందర్, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాదారం మల్లయ్య, తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు గుండు గొన్నక్క, పుట్టల సుగుణ, సంపూర్ణ, స్వప్న, తొగరి స్వామి, కార్మికులు రైతులు పాల్గొన్నారు.




## అనాథ పిల్లలకు గూడు నిర్మాణానికి ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చేయూత

చిట్యాల, ఆగష్టు 10, ప్రభాతవార్త



మండలంలోని పాశిగడ్డ గ్రామానికి చెందిన భుక్యా వసంత, సురేష్ దంపతులు గత ఆరేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. వారికి నలుగురు పిల్లలు ఉన్నారు. పూరి గుడిసెలో ఉన్న గిరిజన అనాథ పిల్లలకు గ్రామస్తులు కొంత మేరకు సహకరిస్తూ వచ్చారు. ఈ క్రమంలో వర్షాకాలం ప్రారంభంలో వీచిన గాలులకు ఉన్న గూడు చెదిరిపోయి రోడ్డున పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ వారు గ్రామానికి వచ్చి అనాథ పిల్లలను అక్కున చేర్చుకున్నారు. కూలిన గూడు స్థలంలోనే వారికి ఇల్లు నిర్మాణం చేయడానికి ఉపక్రమించారు. ఈ మేరకు శనివారం గూడు నిర్మాణం కోసం ముగ్గులు పోసి ఆదర్శంగా నిలిచారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలీ మారుతి తన స్వహస్తాలతో ముగ్గులు పోసి ఆదర్శంగా నిలిచారు. మండల ఇన్చార్జ్ లావణ్య రాజు నాయక్, ప్రధాన కార్యదర్శి బల్ల శోభన్, యూత్ ఇన్చార్జి చింతకింది రాజు, డైరెక్టర్ శీలం అనిల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పుట్ట మధు పరామర్శ

కాటారం, ఆగష్టు 10, ప్రభాతవార్త



కాటారం మండలంలోని ధర్మసాగర్ గ్రామానికి చెందిన తోట ముత్తయ్య తల్లి తోట బానక్క ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శనివారం పరామర్శించారు. మృతురాలు ఆత్మ శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలుపుతున్నట్లు ప్రకటించారు. వారి వెంట బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు మండల లక్ష్మారెడ్డి, నరివేద్ది శ్రీనివాస్, చిట్యాల సమ్మయ్య, మేడిగడ్డ దుర్గారావు, మానేం రాజబాబు, కొండపర్తి రవి, రాజు, మధూకర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి గౌడ సంఘం ఆర్థిక సహాయం

గణపురం, ఆగష్టు 10, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన మేడిపల్లి కొమురయ్య గౌడ్ అనారోగ్యంతో శనివారం ఉదయం మరణించాడు. మరణించిన కొమురయ్య కుటుంబ సభ్యులకు గౌడ సంఘం తరుపున 10000 రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మార్క కొమురయ్య గౌడ్, మార్క చిన్న మొగిలి గౌడ్, మాదాసు అర్జున్ గౌడ్, వొల్లాల సుదర్శన్ గౌడ్, రాంబాబు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## నీటిలో మునిగి బాలుడు మృతి

మల్హర్‌రావు, ఆగష్టు 10, ప్రభాతవార్త



మండలంలోని మల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల బొగ్గుల వాగులోని నీటిలో మునిగి బాలుడు మృతిచెందిన హృదయ విదారక సంఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే గ్రామంలోని మల్యాల దేవేందర్(15) అనే బాలుడు సరదాగా చాపల వేటకు వెళ్లగా నీటిలో మునిగి మృతి చెందాడు. దీంతో తల్లిదండ్రుల రోదనలతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## పేకాట స్థావరాలపై పోలీసులు దాడి

భూపాలపల్లి రూరల్, ఆగష్టు 10, ప్రభాతవార్త

భూపాలపల్లి మండలం మోరంచపల్లి గ్రామంలోని తాళ్లలో శుక్రవారం అర్ధరాత్రి పేకాట స్థావరంపై దాడి చేసి ఆరుగురు వ్యక్తులు ఐరెడ్డి రంగారెడ్డి, వేముల రాజు, పోషణ శంకర్, వీరమల్ల రవికుమార్, వెంపటి సురేందర్, తక్కలపల్లి రవిలపై కేసు నమోదు చేసి వారి నుండి 50250 నగదును సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు భూపాలపల్లి ఎస్సై సుధాకర్ తెలిపారు.

## శ్రావణమాసం సందర్భంగా ఆర్టీసి ప్రయాణికులకు శుభవార్త

ప్రభాతవార్త- బాలసముద్రం:



టిజిఎస్ఆర్టీసి వారు శ్రావణమాసం సందర్భ ంగా ప్రయాణికులకు బంపర్ ఆఫర్ అందిస్తు ందని వరంగల్-1 డిపో మేనేజర్ వంగల మోహన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భ ంగా ప్రయాణికులకు శుభవార్త తెలియజేస్తూ వివాహాది శుభ కార్యాలకు ఫంక్షన్స్ కి, విహార యాత్రలకు బస్‌ఆన్ కాంట్రాక్ట్ పద్ధతిలో బస్సులు అద్దెకు ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. ఈ శ్రావణ మాసంలో ఈ పథకం ఆగస్టు 5 నుండి సెప్టెంబర్ 3 వరకు స్పెషల్ హైర్ చార్జీలో 10 శాతం రాయితీ ఇవ్వబడుతుందని డిపో మేనేజర్ తెలిపారు.

## నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులకు వ్యక్తిగత ఇన్సూరెన్స్ పాలసీ బహుకరణ

కాటారం, ఆగష్టు 10, ప్రభాతవార్త

స్వయంకృషి స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు కొట్టే సతీష్ సహకారంతో, స్థానిక కాటారం మండల కేంద్రంలో గల నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులు 20 మందికి యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీని(వ్యక్తిగత ప్రమాద బీమా కాటారం పోస్ట్ ఆఫీస్‌లో అందించడం జరిగింది. ఈ సందర్భంగా కొట్టే సతీష్ మాట్లాడుతూ ప్రమాదం (యాక్సిడెంట్) అనేది అనుకోకుండా జరిగే విషాద సంఘటన అని, ప్రమాద భీమా ప్రతి ఒక్కరికి అవసరం మరియు భీమా అనేది ప్రతి కుటుంబానికి ఒక ధీమా అని తెలియజేశారు. స్థానిక కాటారం లో గల పోస్ట్ ఆఫీస్‌లో యాక్సిడెంట్ బీమా పైన అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేసి ప్రమాద బీమా పాలసీ దస్తావేజులను అందించిన కొట్టే సతీష్‌ని నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోస్ట్ ఆఫీస్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్స్ మహమ్మద్ జానీ, మెహతాబ్, మధు, అంజలి, స్వప్న, హరీష్ మరియు స్వచ్ఛంద సంస్థ సభ్యులు, నాయిబ్రాహ్మణ సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది.



# కొత్త రైల్వేలైన్ ప్రాజెక్టు వల్ల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఎంతో మేలు

**- కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్**

**- నూతన రైల్వేలైన్ ప్రాజెక్టుల మంజూరుపై కేబినేట్ నిర్ణయంపై మీడియాకు వెల్లడి**

**కొత్తగూడెం, ఆగస్టు 10 - ప్రభాతవార్త:**

గౌరవ కేంద్ర రైల్వేలు, సమాచార, ప్రసార, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్ అత్యంత ప్రాధాన్యతతో చేపట్టిన పాండురంగాపురం - భద్రాచలం - మల్కన్‌గిరి కొత్త రైల్వేలైన్ ప్రాజెక్టును గిరిజన ప్రాంతాల ద్వారా నూతన రైలు మార్గాన్ని అందిస్తూ ఇది అసన్సోల్, వరంగల్ మధ్య ప్రత్యామ్నాయ రైలు మార్గంగా వ్యవహరిస్తామని తెలిపారు. ఈ ప్రాజెక్టు జునాగర్హ - నబరంగ్‌పూర్ - జీపూర్ - మల్కాన్‌గిరి - భద్రాచలం - పాండురంగాపురం మధ్య అనుసంధానంను అందజేస్తుంది. ఈ కొత్త రైలు మార్గం జునాగడ్ - నబరంగ్‌పూర్, మల్కాన్‌గిరి - భద్రాచలం - పాండురంగాపురం మధ్య 290 రూట్ కిలోమీటర్ల మేర రూ.7383 కోట్ల వ్యయంతో చేపడుతున్నారు. ఈ విషయంపై మంత్రి న్యూఢిల్లీలో మీడియా ప్రతినిధులతో, హైదరాబాద్ మీడియాతో వర్చువల్‌గా ఈరోజు అనగా శనివారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో జరిగిన వర్చువల్ విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో దక్షిణమధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్, ఇతర సీనియర్ అధికారులతో పాల్గొన్నారు. ఈ




ప్రాజెక్టు ద్వారా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు ఎంతో ప్రయోజనం పొందుతాయని కూడా పేర్కొన్నారు. ఇది ఉత్తర, తూర్పు భారతదేశానికి అదనపు రైలు కారిడార్ అవుతుందని, దక్షిణ భారతదేశంలో థర్మల్ పవర్ ప్లాంట్‌లకు బొగ్గును వేగంగా చేరవేయడానికి, అల్యూమినియం, ఇనుప ఖనిజ పరిశ్రమలకు మెరుగైన అనుసంధానాన్ని కలినపంచడంలో ప్రయోజనకారిగా సహాయపడుతుంది. ఈ కొత్త లైన్ ఆంధ్ర, తెలంగాణలో వ్యవసాయ ఉత్పత్తులకు విస్తృత మార్కెట్‌కు కూడా అందిస్తుంది. ఇది ఇప్పటికే ఉన్న విజయవాడ - విశాఖపట్నం - భువనేశ్వర్ - కోల్‌కత్తా కోస్తా తీరప్రాంతానికి నూతనంగా నిర్మిస్తున్న వరంగల్ - భద్రాచలం - మల్కన్‌గిరి - జయ్‌పూర్ - టిట్లాగడ్‌కు అదనపు రైలు మార్గాన్ని అందిస్తుంది.

గతంలో వామపక్ష తీవ్రవాదం వల్ల ప్రభావితమైన కలహండి, నబరంగ్‌పూర్, కోరాపుట్, రాయగడ, మల్కన్‌గిరి గిరిజన జిల్లాలకు ఈ లైన్ అనుసంధానాన్ని అందిస్తుంది. ప్రస్తుతం ఈ జిల్లాల్లో ఆర్థిక కార్యకలాపాలకు ప్రారంబమయ్యాయి. శాంతి పునరుద్దరణ జరుగుతోంది. ఈ కొత్తలైన్ కారిడార్ పైన




పేర్కొన్న ఒడిశా, తూర్పు గోదావరి (ఆంధ్రప్రదేశ్) అండ్ భద్రాద్రి కొత్తగూడెం (తెలంగాణ) జిల్లాల సామాజిక - ఆర్థిక అభివృద్ధికి దోహదం చేస్తుంది. ఈ కారిడార్ మహానది బొగ్గు క్షేత్రప్రాంతాల నుంచి మధ్య అండ్ దక్షిణ భారతదేశంలో ఉన్న పవర్ ప్లాంట్‌లకు త్వరిత అనుసంధానాన్ని అందిస్తుంది. కొత్త రైల్వేలైన్ విపత్తుల సమయంలో ప్రత్యామ్నాయ రైలు మార్గంగా ఉపయోగపడుతుందని అశ్విని వైష్ణవ్ తెలియజేశారు. తుఫానుల సమయంలో హౌరా - విజయవాడ తీర మార్గంలో ప్రస్తుతం ఉన్న మార్గాల అనుసంధానం దెబ్బతింటే ఈ ప్రత్యామ్నాయ కొత్త రైల్వే లైన్ ఒడిశాలోని వివిధ జిల్లాలకు అనుసంధానాన్ని అందిస్తుంది. ఇది ఈ ప్రాంతానికి ఆహార ధాన్యాలు, ఎరువులు, వ్యవసాయ ఉత్పత్తులు, సిమెంట్‌ను సులభంగా అందించేందుకు కూడా ఉపయోగపడుతోంది. ఈ కొత్త రైల్వేలైన్ ద్వారా బస్తర్ ప్రాంతం నుంచి దక్షిణ భారతదేశానికి 124 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. రాజమండ్రి అండ్ విశాఖపట్నం లాంటి రద్దీ కారిడార్‌లను దాటవేస్తూ ప్రత్యామ్నాయ మార్గంగా కూడా పని చేస్తుంది. ఈ ప్రాజెక్టు 1 కోటి పనిదినాల ఉపాధిని సృష్టిస్తుంది. 3.80 కోట్ల చెట్ల పెంపకానికి సమానమైన, 267 కోట్ల కిలోల కార్బన్ ఉద్గారాలను తగ్గిస్తుందని అన్నారు.



## నిర్మాణ పనులను ప్రమాణాలతో సకాలంలో పూర్తిచేయాలి : జీఎం సివిల్

**కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు10 - ప్రభాతవార్త:**

సింగరేణి పరిధిలోని నిర్మాణ పనులను రక్షణ, నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని సంస్థ జీఎం(సివిల్) సూర్యనారాయణ అన్నారు. శనివారం సంస్థ సివిల్ ఇంజినీరింగ్ విభాగం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీస్, రైల్వే స్లైడింగ్స్,క్యాపెక్స్ 2024-25 వార్షిక ప్రణాళిక, తదితర ముఖ్యాంశాలపై 12 ఏరియాల సివిల్ విభాగాధిపతులు, అధికారులకు జీఎం దిశానిర్దేశ్యం చేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతు అన్ని ఏరియాల పరిధిలో వివిధ దశల్లో ఉన్న సివిల్ నిర్మాణ పనుల ప్రగతిని తెలుసుకున్నారు. నూతన ప్రాజెక్టులకు సంబందించిన ప్రణాళికలను సకాలంలో పూర్తి చేసి, అమలుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ శుభ్రమైన తాగునీటిని కాలనీలకు సరఫరా చేయాలని సూచించారు. ఈసమావేశంలో సివిల్ క్వాలిటీ కంట్రోల్ సెల్, సివిల్ అధికారులు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ చైర్మన్‌గా చల్లా శ్రీనివాసులు శెట్టి

**అభినందనలు తెలిపిన మాజీ ఎంపీ నామ**

**కార్పొరేషన్, ఆగస్టు 10,ప్రభాతవార్త:**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మనగా చల్లా శ్రీనివాసులు శెట్టి పేరును ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇన్సిట్యూషన్స్ బోర్డు సిఫార్సు చేయడం తెలుగు ప్రజలకు గర్వకారణమని బిఆర్‌ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత ఖమ్మంమాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయన శ్రీనివాసులుశెట్టికి హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ ఆయన నాయకత్వంలో ఎస్‌బిఐ మరిన్ని విజయాలను సాధించి, మరెన్నో మైలురాళ్లు చేరుకోవాలని ఆకాంక్షించారు. అలాగే శ్రీనివాసులు శెట్టి నాయకత్వంలో బ్యాంక్ మరింత ముందుకుసాగి దేశ వ్యాప్తంగా బ్యాంకింగ్ రంగంలో కొత్త మార్గదర్శకాలు సృష్టించేందుకు ఆయనకు శక్తినివ్వాలని మనస్ఫూర్తిగా కోరారు. ఈ పదవి చేపట్టడం ద్వారా దేశ వ్యాప్తంగా తెలుగు ప్రజలఖ్యాతి మరింత పెరుగుతుందని బ్యాంకింగ్ రంగంలో తెలుగు ప్రజల ప్రతిభను ప్రదర్శించే అవకాశం అని ఆయన పేర్కొన్నారు.

# చితికిన చేనేత బతుకులు



**-మధిర ప్రాంతంలో అంతర్ధానంలో నేత వృత్తి**

**-రోజూకూలీలుగా మారి బతుకీడుస్తున్న వైనం**

**-బ్యాంక్‌ల రుణాలు,ప్రభుత్వ చేయూత మృగ్యం**

**-ఆదుకుని గతవైభవానికి మార్గం చూపాలంటున్న నేతన్నలు**

**రాష్ట్రంలోని పలు జిల్లాల్లో చేనేతరంగాన్ని కులవృత్తిగా కొనసాగిస్తూ, దానిపైనే జీవనం కొనసాగిస్తూ అప్పులపాలై, అర్ధాకలితో ఆత్మహత్యలు చేసుకుంటున్న నేతపనివారి జీవన స్థితిలో మార్పుకు ప్రభుత్వం పథకాలు ప్రవేశపెట్టినా అవి వారికి అందని స్థితి...నమ్ముకున్న వృత్తిపని,వంశపరంగా నేర్చుకున్న నైపుణ్యపు పనితనం ఎన్ని ఉన్నా ఇంటిల్లిపాది రోజంతా కష్టించినా కడుపునిండా తిండిదొరకని స్థితి .. చేనేత కళంకారీ నైపుణ్యంతో ఒకప్పుడు ఔరా అనిపించుకున్న నేతన్నలు ఉపాధిహామీ కూలీకి దక్కే భత్యం కూడా దక్కని స్థితిలో ఓపక్క ఆత్మాభిమానం.మరోపక్క ఆకలిబాధ జానెడు కడుపుకోసం చేనేతకార్మికులు పడుతున్న వేదన కనులారా చూసిన వారికి కడుపుదహించుకుపోతుంది..దశాబ్దకాలానికి పైగా మధిర డివిజన్‌లో ఈవృత్తి పై మక్కువతో ప్రభుత్వ పథకాలతో తమకేదో వస్తుంది.తమజీవితాలు బాగుపడతాయని జీవితపు ఆశల పల్లకిలో కాలం వెల్లబుచ్చుతున్న చేనేత కుటుంబాల కథనం ఇది.**

మధిర, ఆగస్టు8 ప్రభాతవార్త

సిరిసిల్ల ప్రాంతంలోని చేనేత ఆంధ్రప్రాంతంలోని మంగళగిరి కళంకారీ కళలకు ధీటుగా మధిర నియోజకవర్గంలోని చేనేతరంగం ఉమ్మడిరాష్ట్రంలో గుర్తింపుపొందిందటే అతిశయోక్తికాదేమో. ప్రత్యేకించి చిలుకూరు,బోనకల్ మండలం ముష్టికుంట్ల, ఎర్రుపాలెం మండలం సఖినవీడు గ్రామాలలోని వందలాది మంది నేతకారుల చేతుల్లో ఎన్నెన్నో చేనేత వస్త్రాలు రూపుదిద్దుకుని పేరుగడించిన ఘనచరిత్ర వీరిది.

మగ్గం సరుగుడుతో పాటు సదుగుపేకల అందమైన రంగురంగుల దారపుపోగులతో నిండిఉండే ఆ హరివిల్లే కిందకు దిగివచ్చిందా అన్నట్లు ఈప్రాంత చేనేత వస్త్రాలు అలరారేవి అంటే అతిశయోక్తికాదేమో. అలాగే ఆనాటి కాకతీయప్రభువులు ముసునూరి నాయకులు, దేంగిచాళక్యరాజులు కూడా ఈప్రాంతంలోని చేనేత వస్త్రాలను ధరించారని ప్రతీతి. మంగళగిరి, ఎర్రుపాలెం ప్రాంతాల మధ్య బంధుత్వాలు ఉండడంతో వారి కళంకారి కళను కూడా వీరు అందిపుచ్చుకుని వీరి నైపుణ్యాలకు మరింత మెరుగుపెట్టి వస్త్రాలను



తయారుచేసేవారనేది చరిత్ర సత్యం.ఆదే విధంగా ఓరుగల్లు ప్రాంత దుప్పట్లను నేసే విధానాన్ని కూడా నేర్చుకుని పాలకులతో షహబాస్ అనిపించారు.

చరిత్రలో దశాబ్దకాలం వరకు తమ ప్రాభవాన్ని కళను ప్రదర్శిస్తూ విరాజిల్లిన ఈప్రాంత చేనేతకళ,వృత్తిపై ఆధారపడిన వారు ప్రాశ్చాత్యనాగరిత ప్రభావానికి కాలానుగునంగా చోటుచేసుకున్న యాంత్రీకీకరణ కుదుపుకు చిక్కి శల్యమై ఔరా అనిపించుకుని గర్వంగా గుర్తింపు పొందిన నేతన్నల కుటుంబాలు ఆకలిదప్పులకు అలమటించే పరిస్తితికి దిగజారింది. 2010వరకు కూడా ఈప్రాంతంలోని చిలుకూరు చేనేతవృత్తితో జీవనం సాగించిన కుటుంబాలు స్పీడు యుగంలో వచ్చి ఆధునిక రంగుల బట్టల ముందు నిలబడలేక ఒడిదొడుగులతో కూడా మా బతుకులు బాగుపడక పోతాయా, పాలకులు మమ్ములను దరిచేర్చుకోలేకపోతారా అన్న ఆశలో ఊగిసలాడారు.

గతంలో ఉమ్మడిరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిపిఎస్ స్కీం కు సంబందించి రూ.12లక్షల మంజూరుకు హామీ లభించినా నేటికీ వీటి జాడ ఇక్కడి చేనేత కార్మికులకు దక్కకపోవడం గమనార్హం. అలాగేరుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వం బ్యాంక్‌లను ఆదేశించినా వీరి వద్ద జామీను పెట్టేందుకు ఏమీలేకపోవడంతో బ్యాంకర్లు చీదరించుకున్న సంఘటనలు వీరి దైన్యస్థితికి నిలువుటద్దం. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం చేతివృత్తులతో పాటు చేనేతరంగానికి చేయూతనిచ్చేందుకు తోడ్పాటు నందిస్తున్న క్రమంలో మధిర నియోజకవర్గంలోని నేతవృత్తి కుటుంబాలకు చేయూతనందించడంతో పాటు ఈప్రాంత ప్రాభవాన్ని కళలకు జీవం పోయాలని డిప్యూటీసిఎం మల్లుభట్టివిక్రమార్కను కోరుతున్నారు.

**మాకు పవర్‌లూమ్ కు రుణాలు మంజూరు చేయాలి ..**

**(రావిలాల సత్యనారాయణ నేతకార్మికుడు)**

చిలుకూరుగ్రామంలో ఉన్న 50 కుటుంబాలు ఈవృత్తిపై ఆధారపడ్డాయి.ప్రభుత్వం పవర్‌లూమ్ ఏర్పాటుచేసుకునేందుకు రుణాలు మంజూరు చేస్తే మాజీవితాలు బాగుపడతాయి.

# 11 న సికింద్రాబాద్ లో చిందు హక్కుల పోరాట సమితి సమావేశం

**చిందులు అధిక సంఖ్యలో హాజరుకావాలి**

**చిందు హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు**

**గజవెల్లి గణపతి, రాష్ట్ర అధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు**

**ములుగు, ఆగస్టు 10, ప్రభాతవార్త :** ఈ నెల 11న సికింద్రాబాద్ లోని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయం పార్శిగుట్ట సికింద్రబాద్ లో చిందు హక్కుల పోరాట సమితి సమావేశం జరుగుతుందని చిందు హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు గజవెల్లి గణపతి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు తెలిపారు. ఇటీవల సుప్రీం కోర్టు ధర్మాసనం ఎస్సీలను వర్గీకరణ చేసి రాజ్యాంగ పరంగా వచ్చే రిజర్వేషన్ ఫలాలను సామాజిక ఆర్థిక రాజకీయ విద్య ఉద్యోగ సంక్షేమ రంగాల్లో అసమానతలకు గురైన కులాలను అందించాలని సుప్రీం కోర్టు సంచలనైన తీర్పు ఇచ్చిందని, ఈ విషయాలపై చర్చించుటకు ఎస్సీలు అందరు సమావేశంకు హాజరు కావాలని వారు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే దీనిపై కమీషన్ వేసి నిర్దిష్టమైన 59 కులాల జానాభా లవెక్కలు సేకరించి వారి వారి వృత్తులు సంస్కృతి ఆచారాలు ఆధారంగా వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఉప కులాలకు



వర్గీకరణ లో మాల మాదిగలు ఉదారంగా వ్యవహరించి సహాయం సహాకారాలు అందించి మిగతా 57 కులాల జనాభా లెక్కల ప్రకారం సమ న్యాయం చేయాలని కోరు కుంటున్నామని తెలిపారు. దీనిలో భాగంగానే భవిష్యత్తు కార్యాచరణ రూప కల్పన చేయుటకు తేదీ 11న ఆదివారం రోజున ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ సమావేశానికి జాతీయ అధ్యక్షులు గజవెల్లి గణపతి, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు. రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ మండల నాయకులు మేధావులు, ఉద్యోగులు, కళాకారులు యువకులు విద్యార్థులు మహిళలు అధిక సంఖ్యలో హాజరు కావాలని గడ్డం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.

# ఊరూరా నిఘా ... దొంగల కోసం పాగా ..!

**ప్రజల కోసం పోలీసులు వినూత్నమైన పనులు**

**ఆధునిక పరిజ్ఞానం ద్వారా అరాచక దండగులు పట్టుబడును**

**ప్రజల్లో భద్రత నెలకొనే దిశగా సీసీ కెమెరాలు**

**మూడు విధాలుగా ఈ కెమెరాలు పరిజ్ఞానం అందుబాటులోకి**

**మండల వ్యాప్తంగా పోలీస్ మొబైల్ ఆన్ చేసే అద్దంవలె దర్శనం**





**మేడారం, ఆగస్టు 10, ప్రభాతవార్త:** ఊరూరా నిఘా ఏర్పాటు చేశారు. దొంగలను పట్టుకునేందుకు పోలీసులు పాగా వేసినట్లు పనులు చేపట్టారు. మండల ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తున్నారు. మండల వ్యాప్తంగా నిఘా నేత్రం ఏర్పాటు పనులు చేపట్టారు. తాడ్వాయి మండలాన్ని నాలుగు విభాగాలు చేసి ప్రధాన కూడళ్లలో నిఘా ఉంచారు. సోలార్ ద్వారా సీసి కెమెరాలు పని చేస్తాయి. తన పరిధిలోని ఇరు వైపులా అర కిలోమీటరు దూరం వరకు కూడళ్లలో ఈ దృశ్యాన్ని చూపిస్తుంది. సిసి కెమెరాలకు పోలీస్ స్టేషన్‌లోని మొబైల్‌కు ఆన్‌చేసి ఉంటుంది.

మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రధాన కూడళ్ల వద్ద సిసి కెమెరాలు పని చేస్తుంటాయి. కెమెరాలు అమర్చేందుకు టీమ్‌లుగా గ్రామాలవారిగా వెళ్లారు. వారి వెంట పోలీస్ సిబ్బంది, పూజారి రమేష్, హోంగార్డు నరేష్, హెడ్ కానిస్టేబుల్ వెంకన్న మరో గ్రామంలో మేడరాం ఏరియాలో పోలీస్ సిబ్బంది సాంబయ్య, హెడ్ కానిస్టేబుల్ గొంది రవీంధర్, మరో గ్రామంలో మరి కొంత మంది వెళ్లినట్లు ఎస్ఐ తెలిపారు. గ్రామాల వారిగా పనులు ప్రారంభమైయ్యాయి, దీంతో ప్రజల్లో భయం పోతుంది. ప్రజలు ఎలాంటి భయబ్రాంతులకు లోనవకుండా ఉంటారు. రాత్రి వేళల్లో తిరగే దుండగులు, దుష్ట శక్తులు, జులాయి వ్యక్తులు, దొంగల బెడద లేకండా ఉంటుంది. మొబైల్ ఓపెన్ చేస్తే కెమెరా ద్వారా అద్దం వలే కనిపిస్తుందని తడ్వాయి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. శనివారం మండల వ్యాప్తంగా మూడు ఏరియాల్లో అరమర్చిన సీసి కెమెరాల పనితనాన్ని చూపించారు. గతంలో సీసి కెమెరాల్లో కేవలం దృశ్యాలు కనిపించేవి. ఇప్పుడు ఆధునిక పరిజ్ఞానంతో అవి పని చేస్తాయి. వ్యక్తి మాట్లాడేది, రోడ్డు వివిధ షాపుల వద్ద సంచరించే వ్యక్తులు ఏం చేసినా, మాట్లాడే మాటలు కూడా వినిపిస్తాయి. వీటి ద్వారా దుండగులను,రోడ్డుపై గొడవలు చేసే జులాయిలు, దొంగలు దొరికిపోనున్నారు. సిసి కెమెరాల టీమ్‌తో పాటు బొల్లు దేవేందర్, ఇర్ప సునీల్ దొర, సిద్ది రెడ్డి, పాక రాజేందర్, మండల కేంద్రంలోని ప్రయాణికులు, మహిళలు, సిసి కెమెరాల పని తనాన్ని చూశారు.

# డ్రైనేజీలపై దర్జా...!

**-డబ్బాలు వేసుకుని డాబుగా వ్యాపారం**

**-కళ్ళుండి మూసుకుంఉటన్న అధికారులు**



పరకాల- ప్రభాతవార్త: అడిగేవారు లేకుంటే ఎంతైనా ఎగురొచ్చని కొందరు రెచ్చిపోతున్నారు. ఇష్టారాజ్యంగా కబ్జాలు చేస్తూ దర్జాగా వ్యాపారం సాగిస్తున్నారు. పరకాల పట్టణంలోనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. పరకాల వ్యాపారం పట్టణంగా పేరొందిన సంగతి అందిరికి తెలిసిందే. పెద్ద వ్యాపారుల వద్ద నుంచి చిరు వ్యాపారుల వరకు తమ సామ్రాజ్యాలను విస్తరించుకోవడానికి పరితపిస్తుంటారు. అవి అనువైన అనుమతైన పద్దతిలో ఉంటే ఎవ్వరికి ఎలాంటి నష్టం లేదు. అయితే పట్టణంలో కందరు చిరు వ్యాపారులు తమ వ్యాపారాల కోసం ప్రజలకు ఇబ్బంది అయ్యే ప్రాంతాలను కబ్జాలకు గురి చేస్తున్నారు. పట్టణంలోని హుజురాబాద్ రోడ్డు లోవో స్క్రాబ్ దుకాణం వద్ద నాలాపై ఉన్న స్థలాన్ని ఓ వ్యాపారి కబ్జా చేశారు. ఇటీవల కురిసిన వర్షానికి ఆ రోడ్డు మార్గంలో నీరు వరదలా ప్రవహించింది. ఈ సమయంలో రాకపోకలు స్తంబించడంతో ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారు. దీంతో పాటు బస్‌స్టేషన్ ప్రక్కన కొందరు చిరు వ్యాపారులు డ్రైనేజీలో సమస్య ఏర్పడితే స్థానిక ప్రజలే ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇదంతా అధికారులకు తెలిసినా... కళ్ళుండి మూసుకుపోతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విషయంలో పాలకులపై మున్సిపల్ అధికారులపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇప్పటికైనా అధికారులు, పాలకులు కళ్ల తెరిచి కబ్జాలను నివారించాలని కోరుతున్నారు.

# సామాజిక తనిఖీ బృందానికి సహకరించాలి

**-ఎంపిడివో పెద్ది అంజనేయులు**

**పరకాల, ఆగస్టు 10, ప్రభాతవార్త** మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామి పథకంలో భాగంగా జరిగే ప్రతి పనిలో సామాజిక తనిఖీ బృందానికి పూర్తి సమాచారం అందించి సహకరించాలని పరకాల ఎంపిడివో పెద్ది అంజనేయులు పేర్కొన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సామాజిక తనిఖీ బృందం పంచాయతీ కార్యదర్శులతో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ 2023 ఆర్థిక సంవత్సరంలో ఉపాధిహామి పథకం ద్వారా చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ వచ్చిన బృదానికి సహకరించాలన్నారు. ఉపాధిహామి పథకం ద్వారా గ్రామాలలో చేపట్టిన పనులపై, రికార్డులను సామాజిక బృందంకు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో యస్.ఆర్పి చెన్నకేశవులు, ఏపీవో ఇందిర, ఈసీ రాజేష్, డిఆర్పీలు టెక్నికల్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## ఈ నెల 30న తొర్రూరులో జరిగే గద్దర్ సభను విజయవంతం చేయండి

**గిద్దె గళం గిద్దె రాంనర్సయ్య**

**కళాకారుల సంఘం అధ్యక్షులు గోల్కొండ బుచ్చన్న**

**ములుగు, ఆగస్టు 9, ప్రభాతవార్త :** గిద్దె గళం గిద్దె రాంనర్సయ్య ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన తొర్రూరు పట్టణ కేంద్రంలో జరిగబోయే గిద్దె గళం గద్దర్ అవార్డ్స్ 2024 సభను ప్రజాస్వామిక వాదులు, ఉద్యమకారులు, విద్యార్థి మేధావులు దళిత బహుజన సంఘాలు కవులు కళాకారులు అందరూ వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రం ఆవిష్కరణ చేశారు. అనంతంర కళాకారుల సంఘం అధ్యక్షులు గోల్కొండ బుచ్చన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కళాకారులు ఒకచోట కలిసే సందర్భాలు లేకుండా పోయాయని, ఒకసారి అందరిని ఏకం చేసి అలాగే దివంగత ప్రజా యుద్ధ నౌక గద్దరన్న కలలు గన్న సమాజం కోసం తన ఆశయాలు ఆలోచనలు ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ఉద్యమ కవివ నాయకులు గిద్దె రాం నర్సయ్య చేపట్టిన కార్యక్రమంలో 100 మంది కళాకారులకు అవార్డులు ప్రదానం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుండి ప్రజలందరు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాకారులు రాగుల శంకర్, మార్త రవి, ఈర్ల సాగర్, ఎండీ. రహీమొద్దీన్, కనకం రాజేందర్, రేలా విజయ్, రామంచ సురేష్, బోడ కిషన్, అమ్మపాట తిరుపతి, రేలా కుమార్, గోల్కొండ నరేష్, ఉండ్రాతి భాస్కర్, కామెర దీపక్, మోగిలిచర్ల రాము, తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగాపూర్ పాఠశాలలో హరితహారం

**మొక్కలు ప్రాణులకు జీవనాధారం**

**ప్రధానోపాధ్యాయులు సర్వర్ అహ్మద్**



**వెంకటాపూర్, ఆగస్టు 9, ప్రభాతవార్త :** మొక్కలు ప్రాణులకు జీవనాధారం అని ప్రధానోపాధ్యాయులు ఎండీ. సర్వర్ అహ్మద్ అన్నారు. స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పాఠవాల అవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు ప్రాణులకు కావాల్సిన ప్రాణవాయువును అందిస్తాయని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదం చేస్తాయని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను సంరక్షించాలని ఎండీ. సర్వర్ అహ్మద్ పిలుపునిచ్చారు. విద్యార్థులు నాటిన మొక్కలకు వారి తల్లిదండ్రుల పేర్లు పెట్టారు. ఈ కార్యక్రమంలో వివో అధ్యక్షురాలు పోలం లక్ష్మీప్రసన్న, పంచాయతీ కార్యదర్శి అనిత, అంగన్‌వాడీ టీచర్ ఎర్రబెల్లి సరోజన, కారోబార్ కార్తీక్, ఆయా భవాని, గ్రామపంచాయతీ సిబ్బంది స్వామి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. అయితే పాఠశాలలో విద్యార్థుల నమోదుతో పాటు పాఠశాల పరిసరాల పరిశుభ్రతను గ్రామంలో పారిశుధ్ధ్య చర్యల్లో చురుకుగా పాల్గొంటున్నారు.

# డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్‌ను వెంటనే ఆమోదించాలి

...నాంపల్లి చంద్రమౌళి

నాంపల్లి,10ఆగష్టు,ప్రభాతవార్త: నల్లగొండ జిల్లా ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలైన మునుగోడు దేవరకొండ నియోజకవర్గాలకు సాగు నీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్‌ను వెంటనే ఆమోదించేవరకు మా పోరాటం కొనసాగుతుందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు.శనివారం నాంపల్లిలో ఏర్పాటు చేసిన మండల కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టుల ద్వారా ఈ ప్రాంతాలకు గత ప్రభుత్వ సాగు నీరు అందించి అభివృద్ధి చేయాలని నిర్ణయించినప్పటికీ,రిజర్వాయర్‌లకు సంబంధించిన పనులు కొంత మేర జరిగి డిపిఆర్‌ను ఆమోదించకపోవడం,పర్యావరణ అనుమతులు తీసుకోవకపోవడం వంటి తప్పిదాలను చేసిందని విమర్శించారు. డిండి ఎత్తిపోతల పథకానికి డిపిఆర్‌ను ఆమోదించి, అధిక నిధులు కేటాయించి ప్రాజెక్టు పూర్తయ్యే వరకు సిపిఎం దశలవారిగా పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా 15 రోజుల పోరాట కార్యాచరణ




ప్రకటించారు. గ్రామాలవారిగా సంతకాల సేకరణ,మండల కేంద్రాలలో తహసీల్దార్ కార్యాలయాల ముందు ధర్నా,రిలే దీక్షలు,సంతకాలను జిల్లా కలెక్టర్‌కు సమర్పించడం ఉంటుందని తెలిపారు.ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటి సభ్యులు కొమ్ము లక్ష్మయ్య,వాసిపాక ముత్తిలింగం, పల్లెటి వెంకటయ్య, ముఖేష్,ఎల్లయ్య,శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# వార్త దినపత్రిక 28వ వార్షికోత్సవ సంచికను ఆవిష్కరించిన.సిఐ వెంకటయ్య



చండూరురూరల్,10ఆగష్టు,ప్రభాతవార్త: వార్త తెలుగు జాతీయ దినపత్రిక 28వ వార్షికోత్సవ సంచికను శనివారం చండూరు సర్కిల్ సిఐ ఏ. వెంకటయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొరిమి ఓంకారం,గుండ్రపల్లి మాజీ సర్పంచ్ బూతరాజు ఆంజనేయులు, బొమ్మరబోయిన సైదులు, వార్త జర్నలిస్టులు గంట శ్రీనివాస్,మాదగోని ఆంజనేయులు ,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎన్ఎన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బెంచిల వితరణ

మర్రిగూడ,10ఆగష్టు,ప్రభాతవార్త:




మండలంలోని సరంపేట తండా మాజీ సర్పంచ్ రమావత్ నాను నాయక్ కుమారులు అశోక్,కృష్ణ ఆర్ఎన్ఎన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సరంపేటతండాలో,స్థానిక పోలీస్ స్టేషన్‌లో,తహసీల్దార్ కార్యాలయంలో బెంచీలను డోనేట్ చేశారు.పుట్టిన ఊరు ఈ ప్రాంతానికి ఎంతో కొంత తమవంతు సహాయం చేయాలన్న ధృక్పథంతో ఈ కార్యక్రమం నిర్వహించామని అన్నారు.భవిష్యత్తులో ఆర్ఎన్ఎన్ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమావత్ శ్రీనునాయక్,విజయ్ కుమారన,రెవెన్యూ,పోలీస్ సిబ్బంది శంకర్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# జూలూరి సుశీల మృతి బాధాకరం

..కంకణాల వెంకట్‌రెడ్డి



చింతపల్లి,10ఆగష్టు,ప్రభాతవార్త: మండలంలోని తీదేడు గ్రామానికి చెందిన జూలూరు శ్రీధర్ మాతృమూర్తి సుశీల మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి , ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సోనగంటి గోవర్ధనాచారి, సొసైటీ డైరెక్టర్ తిరుమణి పాపయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉలుపాల పురుషోత్తంరెడ్డి,సిమర్ల శ్రీను యాదవ్, మర్రు శ్రీనివాస్‌రావు, మర్రు సురేందర్ రావు,మర్రు జనార్ధన్‌రావు,రంగారావు,నందె నీరంజన్,గంటెల ఆంజనేయులు,సిమర్ల శంకర్,వీరమల్ల జగదీష్,ఉడుత శంకర్,వలమోని వెంకటయ్య, శివర్ల రాములు,శివర్ల పర్వతాలు, దాసరి మల్లయనయ,పంగ సత్తయ్య, మెండె రాములు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఎస్ఐ వెంకన్నను సన్మానం

చండూరు,10ఆగష్టు,ప్రభాతవార్త:



చండూరు పోలీస్ స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ ఎన్.వెంకన్నను శనివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంఓల శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం, మాజీ మండల అధ్యక్షుడు ఎండి సుజావుద్దీన్,గుండ్రపల్లి మాజీ సర్పంచ్ బూతరాజు ఆంజనేయులు, శిర్దేపల్లి మాజీ ఎంపిటిసి పోలు వెంకట్‌రెడ్డి,కస్నాల మాజీ సర్పంచ్ బొమ్మరబోయిన ప్రేమలత సైదులు, దాసరి ఆంజనేయులు,బురకల ఎలక్షన్,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ నిర్వీర్యం చేసేందుకు మోడి కుట్ర

...బులుగూరి నరసింహ్మ

చింతపల్లి,10ఆగష్టు,ప్రభాతవార్త:




కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఉపాధిహామీకి 70 వేల కోట్లు మాత్రమే కేటాయించారని,ఉపాధిహామీని నిర్వీర్యం చేసేందుకు మోడి కుట్ర చేస్తున్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బలుగూరి నరసింహ ఆరోపించారు.దేవరకొండ నియోజకవర్గం రైతు భవన్ నిర్మాణ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.గ్రామీణ ఉపాధిహామి పథకానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ పథకంలో పని చేసే కూలీలకు పని దినాలు పెంచి,రోజు వారి కూలి 700 ఇవ్వాలని,ఇంటి స్థలం,కొత్త రేషన్ కార్డులు,పెన్షన్,తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కోశాధికారి సంబారి శంకర్,మండల అధ్యక్షుడు వింజమూరు నరసింహ,వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

చౌటుప్పల్, ఆగష్టు 10 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం తూప్రాన్‌పేట గ్రామానికి చెందిన లబ్ధిదారులకు శనివారం సిఎంఆర్ఎఫ్ నుంచి మంజూరు అయిన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు చెంచల శ్రీనివాస్, గంధం ఆంజనేయులు, మంటిపల్లి రాజు, పరిదం సురేష్, చెంచల మల్లేశం, బాతరాజు నర్సింహా తదితరులున్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల జన్మదిన వేడుకలు

బీబీనగర్, ఆగస్టు 10 ప్రభాతవార్త భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదిన కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, మండల మాజీ రైతు బంధు కన్వీనర్ బొక్క జైపాల్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ చీర ఐలయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి, మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు మంచాల రవికుమార్, నాయకులు ఆకుల ప్రభాకర్, సంకూరి నాగరాజు, కొలను దేవేందర్‌రెడ్డి, ఆల్వ మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జక్కి నగేష్, గూడె శ్రీశైలం, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# హర్ ఘర్ తిరంగా అభియాన్

చండూరు,10ఆగష్టు,ప్రభాతవార్త:



హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా బిజెపి పట్టణ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో శనివారం చండూరు మున్సిపాలిటీలోని స్వాతంత్ర్యయోధుల విగ్రహాలను శుభ్రపరిచారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసింహ, సముద్రాల వెంకన్న, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నపర్తి యాదగిరి,సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, భూతరాజు శ్రీహరి, పెర్ల శంకర్, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు సోమ శంకర్, దోటి శివకుమార్, కటకం నరేష్, రావిరాల శ్రీనివాసులు, చిట్టిపోలు వెంకటేశం, సామా రఘుమారెడ్డి, వెంకన్న, నవీన్, శ్రీకాంత్ సాగర్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్‌క్లబ్‌లో యోగిరెడ్డికి జర్నలిస్టుల కన్నీటి నివాళి

**-భారీగా తరలివచ్చిన గ్రేటర్ వరంగల్ జర్నలిస్టులు**

*హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:*

కూతురుతో సహా ఆత్మహత్యకు పాల్పడిన యువ జర్నలిస్టు, తొలి వెలుగు స్థాఫన రిపోర్టర్‌గా పనిచేసిన గోగిరెడ్డికి గ్రేటర్ వరంగల్ పరిధిలోని జర్నలిస్టులు ఘనంగా నివాళ్ల అర్పించారు. యోగిరెడ్డి శుక్రవారం సాయంత్రం హనుమకొండలోని బాలసముద్రంలోని ఏకశిల పార్కు ఎదురుగా గల తన కార్యాలయంలో కూతురుతో సహా ఉరవేసుకొని ఆత్మహత్యకు పాల్పడగా వారి మృతదేహాలకు శనివారం



వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం యోగిరెడ్డి ఆయన కూతురు ఆధ్య(10) మృత దేహాలను హనుమకొండ ప్రెస్‌క్లబ్‌కు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంజీఎం నుండి ప్రెస్‌క్లబ్ వరకు జర్నలిస్టులు ర్యాలీ నిర్వహించి జర్నలిస్ట్ యోగిరెడ్డి అమర్‌రహై అంటూ నినాదాలు చేశారు. అనంతరం ప్రెస్‌క్లబ్‌లో జర్నలిస్టులు నివాళ్లర్పించి నినాదాలు చేసి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్, జర్నలిస్టు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## జర్నలిస్ట్ యోగి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి సిపిఎం డిమాండ్

*హనుమకొండ ఎడ్యుకేషన్, ఆగస్టు 10, ప్రభాతవార్త :*



ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక యువ జర్నలిస్ట్ తన కూతురుతో కలిసి ఆత్మహత్య చేసుకున్న యోగిరెడ్డి కుటుంబాన్ని ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి ప్రభుత్వాన్ని డిమాండ చేశారు. శనివారం ప్రెస్ క్లబ్‌లో యోగి రెడ్డి భౌతిక దేహానికి పార్టీ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, జిల్లా కమిటి సభ్యులు గొడుగు వెంకట్, నాయకులు ఓరుగటి సాంబయ్య తదితరులతో కలిసి పూలమాలతో నివాళులర్పించి సంతాపాన్ని వాళ్ళ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ...ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయే వారధులుగా పనిచేసే మీడియా మిత్రుడు యోగిరెడ్డి ఆర్థిక ఇబ్బందులలో కొట్టుమిట్టాడుతూ కుటుంబ పోషణ భారం అవుతూ తన కూతురు తాను ఆత్మహత్య చేసేకోవడం అత్యంత బాధాకారమని ఆయన అన్నారు. ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన కోరారు. యోగిరెడ్డి చనిపోయిన దేహాన్ని తన ఇంటికి రాయి ఉండే దగ్గర బాడిని వేయకుండా కనీసం బంధువులను ఆ ఇంటిలోనికి పోనీయకుండా ఇంటి యాజమాన్యం చూడడం సమాజ శ్రేయస్సుకోసం పనిచేసే విలేకరులకి ఇలా జరగడం చాలా అన్యాయం అన్నారు. విలేకరులందరికి సొంత ఇంట్లు నిర్మించి ఇస్తామని పాలకులు చెపుతున్న హామీలు అమలు కావడం లేదని ఆయన మండి పడ్డారు. తక్షణమే ఇల్లు లేని విలేకరులందరికి ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు. అందుకే సిపిఎం పార్టీ ఇల్లు లేని పేదలందరికీ సమీకరించి ఇళ్లస్థలాల పోరాటం నిర్వహిస్తుందని తెలిపారు.

## టీజీఎస్ఆర్‌టిసి యాజమాన్యం చర్యలను ఖండించిన జేపీసీ ఖండన

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

టీజీఎస్ఆర్‌టిసి యాజమాన్యం చర్యలను జేఏసీతో పాటు ఈయు, టీఎంయు, ఎన్ఎంయు, డీబ్ల్యూయు బీకేయూ, కేపీలు తీవ్రంగా ఖండించారు. టీజీఎస్ఆర్టీసి యాజమాన్యం బస్సులో ప్రయాణించే ఆకతాయులు, తాగుబోతులు, సైకో, శాడిస్ట్ మానస్తత్వం కల్గిన వివిధ రకాల వారి అబద్దపు ఫిర్యాదులను ట్విట్టర్‌లో పోస్టింగ్ పెడితే వాటినే నమ్మి, సంస్థలో అంకిత భావం, భక్తి శ్రద్దలతో ఎంతటి కష్టాన్నయినా భరిస్తూ, ఎన్నో బాధలను దిగమింగుతూ ప్రతి రోజు లక్షలాది మంది ప్రయాణికులను క్షేమంగా వారి గమ్యాలకు చేరుస్తూ, పైసా పైసా వసూలు చేసి సంస్థకు ఆదాయం సమకూర్చి ఆసియా ఖండంలోనే మొదటి స్థానంలో సంస్థను నిలబెట్టి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో ఎన్నో సార్లు నమోదు కావడానికి కారణమైన సిబ్బందిని దోషులుగా ప్రజాక్షేత్రంలో నిలబెట్టడాన్ని టీజీఎస్ఆర్టీసి జేఏసీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ కొత్త ప్రభుత్వం వచ్చిన వెంటనే ఎలాంటి విధి విధానాలు చర్చించకుండా, ఎదురయ్యే పరిణామాలు గుర్తించకుండా ఆధరబాధరగా మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టినప్పటికి ఆర్టీసి సిబ్బంది సంస్థ ఉత్తర్వులను గౌరవించి ఇటు సంస్థకు, అటు ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చింది. ఈ సిబ్బందే అని పలు వేదికల్లో చెప్పందన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం కార్మికులు అంకిత భావాన్ని, చిత్తశుద్దిని తక్కువ చేసి చూపించి ప్రజల ముందు దోషులుగా చిత్రికరించి మరిన్ని దాడులు చేయడానికి అవకాశం కల్పించవ వద్దని కోరుకున్నారు.

## రామచందర్‌రావు సేవలు మరువలేనివి

**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**

*హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:*

హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం కార్యదర్శి డిఎస్ రామచందర్‌రావు సేవలు మరువలేనివని సిపిఐ రాష్ట్ర కారయదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర కార్యాలయంలో కార్యదర్శిగా పనిచేసిన రామచందర్‌రావు శనివారం హైదరాబాద్‌లో తుది శ్వాస విడిచారు. ఈ క్రమంలో హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి సిపిఐ నాయకులు పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వర్‌రావు, హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, మండల కార్యదర్శి యేషబోయిన శ్రీనివాస్, నాయకులు వేల్పుల సారంగపాణి, జక్కు రాజుగౌడ్, కొట్టెపాక రవి, పూర్ణచందర్, శివ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ తరహాలోనే బీసీ ఉద్యమం

*హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:*



తెలంగాణ ఉద్యమ తరహాలోనే బీసీ ఉద్యమం కొనసాగిస్తామని మాజీ చీఫ్‌విప్ బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. హైదరాబాద్ ఇందిరా పార్క్‌లో జరిగిన బీసీ సత్యగ్రహ దీక్షలో పాల్గొని మాట్లాడుతూ గ్రామ స్థాయిలో బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేయాలని పార్టీలకు అతీతంగా బీసీ ఉద్యమానికి అందరు కలసిరావాలన్నారు. పార్టీలకు అతీతంగా బీసీ ఉద్యమానికి అందరు కలిసి రావాలన్నారు. బీసీ కుల గణన వెంటనే చేపట్టాలన్నారు. బీసీ కుల గణన అనంతరమే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలన్నారు. బీసీలకు అన్ని రంగాల్లో రిజర్వేషన్‌లు అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలోని బిజెపి రెండు బీసీలను ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయన్నారు. బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని అన్ని బీసీ సంఘాలు ఏకం కావాలని రాష్ట్రంలో బీసీ కుల గణన జరిగే వరకు పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంగు అశోక్‌యాదవ్, చెన్నం మధు, బీసీ నాయకులు పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీనారాయణ, నార్లగిరి రమేష్, మట్టపెల్లి రమేష్, నాయకులు కనక రాజు, జానకి, రాములు, కూచన సునీల్, తాడిశెట్టి క్రాంతికుమార్, రాజు, మహేష్, రఘు, అశోక్, రామ్‌మూర్తి, రాజు, బీసీ విద్యార్థి నాకులు గంద్ర కోట రాకేష్‌యాదవ్, శ్రీకాంత్‌చారి, వీరస్వామి, ప్రణయ్, రాకేష్, వాసు, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

*పర్వతగిరి, ఆగస్టు 10, ప్రభాతవార్త*



పర్వతగిరి మండల కేంద్రం లోని బీసీకాలనీలో సుమారు 3లక్షల సీడీఎఫ్ నిధులతో 80 మీటర్ల రోడ్డుకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కొబ్బరికాయ కొట్టి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, టౌన్, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ యోగి మరణం ఓరుగల్లు జర్నలిసాజినిక తీరని లోటు

**-ఏనుగుల రాకేష్‌రెడ్డి టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు**

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

నిజాయితీకి నిలువుటద్దం, మీడియా రంగంలో ఆణిముత్యం, నన్ను ఎంతగానో అభిమానించే ఆత్మీయ సోదరుడు, తొలి వెలుగు స్టాఫర్ యోగి లేడనే వార్త తనను ఎంతో కదిలించిందని టిఆర్ఎస్ నాయకులు ఎనుగుల రాకేష్‌రెడ్డి అన్నారు. ఉన్నతమైన విలవలను పాటిస్తూ తన వృత్తికే వన్నెను తీసుకొచ్చిన యోగి చిరకాలం మా గుండెల్లో మిగిలిపోతాడన్నారు. యోగి తన కూతురు ఆధ్యలకు శాంతి చేకూర్చాలని ఆ దేవుణ్ణి ప్రార్థిస్తున్నామన్నారు.

## పోలీసులచే ఎన్‌సీసీ విద్యార్థులకు అవగాహన సదస్సు

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 10 ప్రభాతవార్త :*



కేయూలో ఎన్‌సీసీ పదవ తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో పదిరోజుల పాటు క్యాంప్ జరుగుతున్నట్లు కమాండెంట్ కల్నల్ ఎస్ఎస్ రమధురై తెలిపారు. ఈక్యాంపు ఈనెల 5నుంచి 14వ తేదీ వరకు కొనసాగుతుందని, ఆరవ రోజు ఎన్‌సీసీ క్యాడెట్స్‌కు ట్రాఫిక్ కంట్రోల్, ట్రాఫిక్ నియంత్రణపై రోడ్డు ప్రమాదాలపై కాజిపేట ట్రాఫిక్ సీఐ నాగబాబు హాజరై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ త్రిబుల్‌రైడింగ్ చేయడం నేరమని, లైసెన్స్ లేకుండా వాహనం నడపడం నేరమని, మైనర్ డ్రైవింగ్ చేయడంపట్ల వాహన యజమానితోపాటు మైనర్‌కు జైలుశిక్ష పడుతుందన్నారు. ప్రమాదవశాత్తు లైసెన్స్ లేకున్నా వాహనానికి ఇన్సూరెన్స్ లేకున్నా రాంగ్‌రూట్‌లో ప్రయాణం చేసినా సిగ్నల్ జంప్ అయినా నూతన చట్టంలో కఠినమైన శిక్షణ పడుతుందని సీఐ నాగబాబు వివరించారు. ప్రతీ ఎన్‌సీసీ క్యాడెట్‌కు లైసెన్స్, హెల్మెట్ తప్పకుండా ధరించి ఇతరులకు ఆదర్శంగా ఉండాలని ట్రాఫిక్ రోడ్డు ప్రమాదాల నియంత్రణపై శిక్షణ ఇచ్చి వాటి ప్రాధాన్యత వాటి ఉపయోగాల గురించి శిక్షణ ఇవ్వడమే కాకుండా ఇతరుల ప్రాణాలపై దృష్టిపెట్టాలన్నారు. ఈ క్యాంపులో ప్రత్యేక డ్రిల్ పరేడ్ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కెప్టెన్ డాక్టర్ పి.సతీష్‌కుమార్, కెప్టెన్ డాక్టర్ ఎం.సదానందం, సుబేదారి మేజర్ సుహాస్కథం, లెఫ్టినెంట్ గణేష్, సెకండా ఆఫీసర్ ప్రవీణ్‌కుమార్, కెప్టెన్ డాక్టర్ సబిత, ఫస్ట్ ఆఫీసర్ బాలురెడ్డి, థర్డ్ ఆఫీసర్ శాంతి, జి సీఐ సుజిత, సీత లూ సూపరింటెండెంట్ అరుణ, కుమార్‌స్వామి, సతీష్, మహేష్, ఏడుకొండలుతోపాటు 580మంది క్యాడెట్స్ పాల్గొన్నారు.

# ఇకనుండి ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే భారీ జరిమానాలు

**వరంగల్ క్రైమ్,ఆగస్టు 10, ప్రభాతవార్త:** నూతన చట్టాల ప్రకారం ఇకనుండి ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే ఆరీ జరిమానాలు చెల్లించకతప్పదు. రెడ్‌లైట్ ఉల్లంఘన : మునుపటి జరిమానా రూ. 100, ప్రస్తుత జరిమానా రూ. 500, ఆధారిటీ ఆదేశాలను దిక్కరించడం : మునుపటి జరిమానా రూ. 500, ప్రస్తుత జరిమానా రూ. 2,000 లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ : మునుపటి జరిమానా రూ. 500, ప్రస్తుత జరిమానా రూ. 5,000, అతివేగం : మునుపటి జరిమానా రూ. 400, ప్రస్తుత జరిమానా రూ. 1,000, ప్రమాధకరమైన డ్రైవింగ్ : మునుపటి జరిమానా రూ. 1,000, ప్రస్తుత జరిమానా రూ. 5,000, డ్రంక్ అండ్ డ్రైవ్ : మునుపటి జరిమానా రూ. 2,000, ప్రస్తుత జరిమానా రూ. 10,000, రేసింగ్, స్పీడింగ్ : మునుపటి జరిమానా రూ. 500, ప్రస్తుత జరిమానా రూ. 5,000, హెల్మెట్ ధరించకపోవడం : మునుపటి జరిమానా రూ. 100, ప్రస్తుత జరిమానా రూ. 1,000 మరియు మూడు నెలలకు లైసెన్స్ రద్దు, సీట్ బెల్ట్ ధరించకపోవడం: మునుపటి జరిమానా రూ. 100, ప్రస్తుత జరిమానా రూ. 1,000, అత్యవసర వాహనాలకు అడ్డుకుంటే : మునుపటి జరిమానా నిర్ధిష్ట జరిమానా, ప్రస్తుత జరిమానా రూ. 10,000, బైక్‌పై ట్రిపుల్ రైడింగ్ : ప్రస్తుత జరిమానా రూ. 1,200, ద్విచక్రవాహనాలపై ఓవర్ లోడ్ : మునుపటి జరిమానా రూ. 100, ప్రస్తుత జరిమానా రూ. 2,000 మరియు మూడు నెలలకు లైసెన్స్ రద్దు, ఇన్సూరెన్స్ లేకుండా డ్రైవింగ్ : మునుపటి జరిమానా రూ. 1,000, ప్రస్తుత జరిమానా రూ. 2,000 కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టాలతో పాటు నూతన రహదారి భద్రతా నిబంధనలు కూడా ఈనెలలో అమలులోకి వచ్చాయి ఈ చట్టాల ప్రకారం రోడ్డు ప్రమాదాలకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. గతంలోనే మైనర్లు వాహనాలు నడిపి యాక్సిడెంట్లు చేస్తే పెద్దవారికి శిక్షలు పడేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. కొత్త చట్టాల ప్రకారం.. ఇప్పుడు మైనర్లు వాహనం నడుపుతూ పట్టుబడితే ఏకంగా రూ.25 వేల రూపాయలు జరిమానా విదిస్తారు. దాంతో పాటు 25 ఏళ్ల వయసు వచ్చే వరకు లైసెన్స్ పొందే అవకాశం లైసెన్స్ పొందే అవకాశం లేకుండా ఆంక్షలు విధించనున్నారు.

## లక్ష్మీనృసింహా స్వామిని దర్శించుకున్న ఐజీ తరుణ్

### ఘన స్వాగతం పలికిన ఆలయ అధికారులు

### ఆలయ విశిష్టతను తెలిపిన అర్చకులు

**మంగపేట ఆగస్టు10, ప్రభాతవార్త**

మంగపేట మండలంలోని పవిత్ర పుణ్య క్షేత్రం మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనృసింహా స్వామి ఆలయాన్ని మల్టీజోన్ ఐజీ తరుణ్ జోషి తన మిత్రులతో కలిసి శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన అధికారులకు ఆలయ అర్చకులు, కార్యనిర్వాహక కార్యదర్శి ఆలయ సాంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఐజీ, ఆయన మిత్రుల గోత్రనామాలతో అర్చన చేశారు. తీర్ధ ప్రసాధాలను అందించారు. శ్రీలక్ష్మీనృసింహా స్వామి ఆలయ విశిష్ట గురించి, స్వామి వారు ఇక్కడ వెలసిన తీరును, గుట్ట ముక్క చరిత్రను వారికి వివరించారు. అదే విధంగా పవిత్ర జలం చింతామణి నీటి మొక్క విశిష్టత గురించి వివరించారు. అనంతరం వారికి స్వామివారి శేష వస్త్రాలు అందించారు. ఆయన వెంట ఏటూర్‌నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, సిఐ అనుముల శ్రీనివాస్, మంగపేట ఎస్ఐ టీవీఆర్ సూరి తదితరులు ఉన్నారు. మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనృసింహా స్వామిని విజయవాడ శ్రీకనకదుర్గమ్మ దేవస్థానం చైర్మెన్ రాంబాబు దంపతులు శనివారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. గర్భాశయంలో స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యకమాలను నిర్వహించారు. ఆలయ విశిష్టతను వివరించారు. అనంతరం వారి దంపతులకు ఆశీర్వచనం చేసి తీర్ధ ప్రసాధాలను అందించారు.





## మద్యం కృత్రిమ కొరత సృష్టిస్తున్న సిండికేట్ వైన్‌షాపులు

### ఆబ్కారి మద్యం మొత్తం బెల్టుషాపులకే

### పట్టిపట్టనట్లు అబ్కారి, విజిలెన్స్ శాఖ

### వైన్‌షాపుల సిండికేట్ నడిపించేది మాత్రం పేరుమోసిన లిక్కర్‌డాన్





**బయ్యారం,ఆగస్టు10,ప్రభాతవార్త**

మండలంలో పేరుకు మూడు వైన్‌షాపులు అంతా ఒక్కరే నడిపిస్తున్నారు. సమ్మక్క, శ్రీరామ, కనకదుర్గ వైన్‌షాపులు సిండికేట్‌తో మండలంలో మద్యం కొనుగోలు దారుల జేబులకు చిల్లుపెడుతూ బెల్టుసాపులకు మద్యాన్ని గ్రామగ్రామాన ప్రైవేట్ ఆటో వాహనాల ద్వారా ఏరులై పారిస్తున్నారు. ప్రతినెల అబ్కారి ఇండెంట్ మద్యం వైన్ షాపులలో పెట్టరు. అంతా బెల్టుషాపులకే తరలించి అధిక ధరలకు సొమ్ముచేసుకొని కోట్ల రూపాయలు గడిస్తున్నారు. ప్రతి రోజు ఉదయం నుండి అర్ధరాత్రి వరకు సుమారు 10,15ఆటోలు, ట్రాలీలలో మద్యం తరలిస్తున్నారు. బ్రాండెడ్ మద్యం, బీర్ మాత్రం ఆ షాపులలో చూద్దామన్నా కనబడవని షాపులలో ఎమ్మార్పి ధరలకు విక్రయిస్తే గిట్టుబాటు కాదని గుట్టుగా తమ పని కానిచేస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. అదే బెల్టుసాపులో మద్యం ఎల్లప్పుడు అందుబాటులో ఉంచుతూ బాటిల్‌కు రూ.15నుండి 20వరకు అధిక ధరలకు విక్రయిస్తున్నారు.

### సిండికేట్ లిక్కర్ సీసాలపై కోడ్‌మార్కుతో బెల్టుషాపుకు మద్యం యదేచ్చగా తరలింపు

మండలంలో ఎస్ఎస్‌కె స్టిక్కర్‌లు ముద్రించి మద్యం బాటిల్‌పై అతికించి వారి లిక్కర్ మాఫియా, సిండికేట్ స్టిక్కర్‌లు ఉంటే ఆ బెట్లుషాపులో మద్యం అమ్మాలి. ఎస్ అంటే శ్రీరామ, ఎస్ అంటే సమ్మక్క, కె అంటే కనకదుర్గ అన్నమాట. స్టిక్కర్ లేదంటే వారిపై కేసులే. మండలంలో మూడు షాపుల మద్యం కాదని ఇతర ప్రాంతాల నుండి మద్యం తెచ్చి అమ్మితే అట్టి మద్యాన్ని స్వాదీనం చేసుకొని నానా యాగి చేసిన సంఘటనలు గతంలో కోక్కొల్లలు. సిండికేట్ స్టిక్కర్‌లతో మద్యం వ్యాపారం జోరుగా సాగుతుంది.

### లిక్కర్ మాఫియా డాన్‌కు రాజకీయ అండ:

లిక్కర్ మాఫియా డాన్ రాష్ట్రంలోనే పేరుమోసిన వ్యక్తి.

ఇతడు జిల్లాలోని డోర్నకల్ నివాసి. ఇతడు రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి చేరి లిక్కర్ స్పిరిట్ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా మద్యం వ్యాపారం వర్ధిల్లేందుకు ప్రణాళికలు వేసుకొని దశాబ్ధాల తరబడి లిక్కర్ వ్యాపారం నడిపించడం ఆయన నైజం. ఆయనకు ఎదురు తిరిగి వ్యాపారం చేయాలంటే అవతలి వారికి ముచ్చెమటలే. లిక్కర్ డాన్ పెద్దల, రాజకీయ నాయకులకు, అధికారులకు నెలనెలా ఎవరివాటా వారిదే అని పలువురు చర్చించుకుంటున్నారు.

### చేష్టలుడిగి చూస్తున్న సంబందిత అధికారులు:

మండలంలో సిండికేట్ మద్యం దందా తెలియదా అంటే తెలుసనే చెప్పవచ్చు. యదేచ్చగా మద్యం బెల్టుషాపులకు అధిక రేట్లకు విక్రయిస్తే ప్రభుత్వానికి ఆదాయమని వాటిని ఆపితే ఎలా అంటారు.

ఇక్కడ లిక్కర్ మాఫియా సేఫ్, బెల్టుషాపుల నిర్వాహకులు సేఫ్. మద్యం వినియోగదారుల జెబుకు మాత్రం చిల్లు, వారి ఆరోగ్యం హరి, ఇంత తంతు జరుగుతున్నా సంబందిత అబ్కారిశాఖ, విజిలెన్స్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంలో ఆంతర్యం ఎంటని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు.

# వరంగల్ వార్త

## నూతన రెవెన్యూ (ఆర్ఓఆర్) -2024 ముసాయిదా బిల్లుపై చర్చా కార్యక్రమం

### టిజిటిఎ కార్యవర్గ సభ్యులు, ఎమ్మార్వో మహ్మద్ ఇక్బాల్



**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త :**

తెలంగాణ తహసీల్దార్ల సంఘం (టిజిటిఎ) ఆధర్యంలో నూతన రెవెన్యూ (ఆర్ఓఆర్) - 2024 ముసాయిదా బిల్లుపై చర్చా కార్యాక్రమం నిర్వహిస్తున్నట్లు వరంగల్ మండల ఎమ్మార్వో ఎండి ఇక్బాల్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతిపాదించిన నూతన రెవెన్యూ (ఆర్ఓఆర్) ముసాయిదా బిల్లుపై తెలంగాణ తహసీల్దార్ల సంఘం (టిజిటిఎ) ఆధ్వర్యంలో నేడు దివి : 11.08.2024 ఆదివారం మధ్యాహ్నం 2.00 గంIIటలకు వరంగల్ కలెక్టరేట్ కాన్ఫరెన్స హాల్ నందు చర్చా కార్యాక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ డిప్యూటీ కలెక్టర్ల సంఘం (డిసిఎ) అధ్యక్షులు గౌరవ వి. లచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ, టి.జి.టి.ఎ. రాష్ట్ర అధ్యక్షులు రాములు, సెక్రెటరీ జనరల్ శ్రీపూల్ సింగ్ చౌహాన్ ప్రధానకార్యదర్శి శ్రీ పాక రమేష్ పాల్గొననున్నారు. ప్రభుత్వం ప్రతిపాదించిన ముసాయిదా బిల్లుపై చర్చించి రైతులు, పట్టాదారులకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం ఉమ్మడి వరంగల్ జిల్లా టి.జి.టి.ఎ. ఆధ్వర్యంలో ఏర్పా చేయడమైనది. అందుచేత రైతులు రెవెన్యూ ఉద్యోగులు బార్ అసోసియేషన్ అడ్వకేట్స్ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమ వివరాలను టి.జి.టి.ఎ. కార్యవర్గ సభ్యులు మహ్మద్ ఇక్బాల్, అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీ బండి నాగేశ్వర్‌రావు అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీ విక్రమ్‌కుమార్, జాయింట్ సెక్రెటరీ పియస్ ఫణికుమార్, వైస్ ప్రెసిడెంట్ అధికారులు శనివారం వెల్లడించారు.

## డాక్టరేట్ అందుకున్న దుప్పటి సంజయ్‌కుమార్



**పరకాల, ఆగస్టు 10, ప్రభాతవార్త**

పరకాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్న నడికూడ గ్రామ నివాసి దుప్పటి సంజయ్‌కుమార్ చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ నుండి కంప్యూటర్ సైన్స్ విభాగంలో డెవలపింగ్ సిస్టమ్స్ విచ్ లర్న్ నేమ్స్ ఫ్రమ్ డిఫరెంట్ లాంగ్వేజెస్ బై రేకాగ్నైజింగ్ దెం" అనే అంశంపై ఏ రమేష్‌బాబు పర్యవేక్షణలో సంజయ్‌కుమార్ పరిశోధన చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ కులపతి డా.సిహెచ్ పురుషోత్తంరెడ్డి, సంజయ్‌కుమార్‌ని అభినందించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా.సాత్వికరెడ్డి, రిసర్చ్ డీన్ ఆచార్య టి.క్రిస్టోఫర్, రిజిస్టర్ ఆచార్య రవీందర్, ఇతర అధ్యాపకులు, పబ్లిక్ రిలేషన్ గాదె రాంబాబు పాల్గొన్నారు.

## రక్షణపై సింగరేణి అధికారులకు వీడియో కాన్ఫరెన్స్

**భూపాలపల్లి, ఆగస్టు10, ప్రభాతవార్త**

సింగరేణిలో జరుగుతున్న ప్రమాదాలు, నివారణ చర్యల విషయంలో ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్, పర్సనల్ ) ఎన్‌వికే శ్రీనివాస్, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి సత్యనారాయణరరావు, (ప్లానింగ్ అండ్ ప్రాజెక్టు) జి వెంకటేశ్వర్‌రెడ్డిలతో పాటు వివిధ డిపార్ట్‌మెంట్‌లకు చెందిన అధిపతులు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో భూపాలపల్లి ఏరియా జీఎం సయ్యద్ హబీభ్‌హుస్సేన్, ప్రాజెక్టు ఆఫీసర్ వెంకట్రామిరెడ్డి, ఏరియా సేఫ్టీ అధికారి జీఎల్ ప్రసాద్, డివైపీఎం క్రాంతికుమార్, అన్ని గనుల ఏజంట్‌లు, మేనేజర్‌లు, సేఫ్టీ అధికారులు, వేల్ఫేర్ ఆఫీసర్‌లు, ఆయా గనుల ఫిట్, సేఫ్టీ కమిటీ మెంబర్స్ పాల్గొన్నట్లు అధికార ప్రతినిధి గుండు రాజు తెలిపారు.



# సైక్లింగ్‌లో అబ్బురపర్చుతున్న 'క్రిష్'

**- పోలీసుశాఖతోపాటు జిల్లా వాసుల నుంచి ప్రశంసలు**

**- విద్యార్థి వెంకటరామక్రిష్ణారెడ్డిని ప్రత్యేకంగా అభినందించిన ఏసీపీ పార్థసారథి**

*జనగామ కలెక్టరేట్, ఆగస్టు 10 ప్రభాతవార్త :*



జనగామ పట్టణంలో శనివారం హన్మకొండ టు జనగామ వరకు ఏజె పిడెల్ ప్రతినిధులు సైక్లింగ్ ఈవెంట్ (77కి.మీ ఈవెంట్) నిర్వహించారు. ఈ సైక్లింగ్ పోటీల్లో హన్మకొండకు చెందిన ఏడో తరగతి విదనఆయర్థి వెంకటరామకృష్ణారెడ్డి నిక్ నేమ్ (క్రిష్) చురుకుగా వ్యవహరించి చూపరులను అబ్బురపరిచాడు. సైక్లింగ్ మారథాన్‌లో సుమారు 50మంది సైక్లిస్టులు పాల్గొన్నారు. ఈ ఈవెంట్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థి వెంకటరామక్రిష్ణారెడ్డి నిక్ నేమ్ (క్రిష్)ను ఏసీపీ పార్థసారథితోపాటు, జనగామ పోలీస్ సిబ్బంది, జనగామ జిల్లా వాసులు, క్రీడాకోచ్‌లు అభినందించారు. అనంతరం పట్టణంలోని ఓ హోటల్‌లో ఏసీపీ పార్థసారథి ఆధ్వర్యంలో ఈవెంట్‌లో పాల్గొన్న సైక్లిస్టులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ విద్యార్థి క్రిష్ భవిష్యత్‌లో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.

జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## విష్ణు దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కడియం

*చిల్పూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త :*

చిల్పూరు మండలం శ్రీపతిపల్లి గ్రామదేవతను శనివారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి దర్శించుకున్నారు. గత ఆరునెలల క్రితం శ్రీపతిపల్లి గ్రామంలో కొండా దంపతులు సురేఖ మురళీ కొండ సినిమాను గ్రామంలో మొదలుపెట్టగా గ్రామంలోని దేవత విష్ణు దుర్గమ్మను దర్శనం చేసుకొని సినిమా సూపర్‌హిట్ కావాలని మొక్కులు అప్పగించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, శ్రీపతిపల్లి గ్రామ ప్రజలు తనకు ఓట్లు వేసి గెలిపించారని, అభివృద్ధి చేసే బాధ్యత తనపై ఉందన్నారు. గ్రామ ప్రజలు తన దగ్గరికి ఏసమస్య ఉన్నా వచ్చి కలిసినా పరిష్కరించే బాధ్యత నాదేనన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కార్యకర్తలు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తన భర్తకు ఏమైనా జరిగితే ఎమ్మెల్యే శ్రీహరిదే బాధ్యత

**- మాజీసర్పంచ్ కేశిరెడ్డి ప్రత్యూషారెడ్డి**

*చిల్పూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త :*



నియోజకవర్గ ఎమ్మెల్యే కడియంశ్రీహరి కొండా దంపతులను శ్రీపతిపల్లిలోని గ్రామంలో మొక్కులు తీర్చుకునేందుకు రావద్దని చేసిన ఆరోపణలపై స్థానిక మాజీ సర్పంచ్ కేశిరెడ్డి ప్రత్యూషారెడ్డి ఆమె భర్త మనోజ్‌రెడ్డి ఎమ్మెల్యే శనివారం గ్రామానికి రాగా అడిగేందుకు వెళ్లడంతో పోలీసులు అడ్డుకున్న సంఘటనపట్ల ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. సంఘటనకు సంబంధించి మాజీసర్పంచ్ ప్రత్యూషారెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... కొండా దంపతులు చిల్పూరు మండలం శ్రీపతిపల్లి గ్రామ దేవతకు కొన్నిరోజుల క్రితం మొక్కుకొని కొండా సినిమాను తీశారని, ఆ సినిమా హిట్ కావడం వల్ల వారు రూ.7లక్షల విలువగల హారంతో అమ్మవారికి మొక్కులు చెల్లించేందుకు ఈనెల 9న గ్రామానికి వచ్చి మొక్కులు చెల్లిస్తామని స్థానిక గ్రామ మాజీసర్పంచ్ ప్రత్యూషారెడ్డి ఆమెభర్త మనోజ్‌రెడ్డికి తెలుపడం జరిగిందన్నారు. మూడునాలుగు రోజులకు నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కొండా దంపతులు రావద్దన్నారని మనోజ్‌రెడ్డి సోషల్‌మీడియా ద్వారా గ్రామ ప్రజలకు తెలియచేశారని, దీంతో గ్రామ ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల మధ్య ఘర్షణలు తలెత్తాయి. ఈవిషయమై గ్రామంలో ఒక కొలిక్కి రాకపోవడంతో నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం గ్రామానికి రావడంతో విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ కేశిరెడ్డి ప్రత్యూషారెడ్డి, తన భర్త మనోజ్‌రెడ్డిలు కొండాదంపతులను ఎందుకు రావద్దన్నారని అడిగేందుకు గాను దుర్గమ్మ గుడివద్దకు వెళ్లి రోడ్డుపై మనోజ్‌రెడ్డి కూర్చోగా ఎస్ఐ నవీన్‌కుమార్ సిబ్బందితో కలిసి అతడిని స్టేషన్‌కు తరలించారు. అనంతరం మనోజ్‌రెడ్డి భార్య ప్రత్యూషరెడ్డి మాట్లాడుతూ గ్రామంకోసం గ్రామ అభివృద్ధికోసం మొక్కులు చెల్లించుకునేందుకు వస్తున్న వారిని అడ్డుకున్న విషయం అడగాడానికి వెళ్లిన మనోజ్‌రెడ్డిని అక్రమంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి తన భర్తపై కేసులు పెడుతున్నాడని ఆరోపించారు. మనోజ్‌రెడ్డికి ఏమైనా అయితే ఎమ్మెల్యే కడియం శ్రీహరి బాధ్యత వహించాలని ప్రత్యూషారెడ్డి అన్నారు.

## మండలంలోనే ప్రజావాణీ

*బచ్చన్నపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త :*



ప్రతీ సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ ఫణికిషోర్ అన్నారు. ఇకనుంచి ప్రనతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమస్యలు ప్రజలనుంచి ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గిర్దావర్‌లు శ్రీనివాసరావు, మునావర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీబుగులు వేంకటేశ్వర స్వామి వారకళ్యాణం

*చిల్పూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త :*

చిల్పూరు మండలకేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి సన్నిధిలో శనివారం సందర్భంగా అర్చకులు వేదమంత్రోచ్చారణలతో అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణంను నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు కళ్యాణాన్ని చూసేందుకు గాను వివిధ గ్రామాలు, పట్టణాలనుంచి అధికసంఖ్యలో హాజరై కన్నులార వీక్షించారు. స్వామివారి కళ్యాణం అనంతరం అన్నదాతలు హైదరాబాద్ వాస్తవ్యులు ఎడ్ల మోహన్‌రెడ్డి-వెంకట విజయలక్ష్మీ అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఈవో బి.లక్ష్మీప్రసన్న, ఆలయ చైర్మన్ మామిడాల యాదవరెడ్డి, మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ముఖ్య అర్చకులు బి.రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్య పరిష్కారమే రైతు పొలంబాట

*బచ్చన్నపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త :*



రైతులు విద్యుత్ సమస్య పరిష్కారమే విద్యుత్‌శాఖ రైతు పొలంబాట అని విద్యుత్‌శాఖ డీఈ ఎం.లక్ష్మీనారాణరెడ్డి, ఏడీఈ డి.వేణుగోపాల్ అన్నారు. విద్యుత్‌శాఖ డీఈ లక్ష్మీనారాయణరెడ్డి, ఏడీఈ డి.వేణుగోపాల్ సమక్షంలో బచ్చన్నపేట రైతులు ఎస్ఎస్7 ట్రాన్స్‌ఫార్మర్ వద్ద వ్యవసాయ బావి మోటార్ల స్టార్టర్లకు 12మంది రైతులు కెపాసిటర్లు ఏర్పాటు చేసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల ప్రమాదాల నివారణకోసం తీసుకోవాల్సి న తగు జాగ్రత్తల గురించి తెలియచేశారు. వ్యవసాయం బావి మోటారు స్టార్టర్లకు వాడాలని సూచించారు. ఏఈ రాజ్‌కుమార్, సబ్ ఇంజనీర్ అజయ్‌కుమార్, ఎస్ఎల్ఐ సారయ్య, లైన్‌మెన్‌లు జలంధర్‌రెడ్డి, రాములు, జెఎల్ఎంలు మహేష్, రాంబాబు, కట్టర్ల విలాస్, ప్రవీణ్, శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

## సింగరాజుపల్లిలోని ఫర్టిలైజర్‌షాపులో చోరీ

*దేవరుప్పుల, ఆగస్టు 10 ప్రభాతవార్త :*



మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలోని శ్రీ మల్లికార్జున ఫర్టిలైజర్ షాపులో గుర్తుతెలియని వ్యక్తులు చోరికి పాల్పడినట్లు దేవరుప్పుల ఎస్ఐ సృజన్‌కుమార్ తెలిపారు. షాపు యజమాని ఫిర్యాదు మేరకు ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. శ్రీమల్లికార్జున ఫర్టిలైజర్ షాపు వెనుకవైపు డోరు పగులకొట్టి కౌంటర్‌లోఒని రూ.20వేల నగదుతోపాటు రెండు సిసికెమెరాలు, రూటర్‌ను దొంగిలించారని, మొత్తం రూ.40వేలు దొంగిలించినట్లు తెలిపారు. ఈసంఘటనపై ఫర్టిలైజర్‌షాపు యజమాని చిర్ర రాజు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి సంఘటన స్థలానికి క్లూస్‌టీం ద్వారా ఫింగర్‌ప్రింట్స్ తీసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

*చిల్పూర్, ఆగస్టు 10 ప్రభాతవార్త :*



మండలంలోని శ్రీపతిపల్లి గ్రామశాఖ అధ్యక్షులు పోలవేణి నరేష్ తల్లి యాదమ్మ మరణించగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి యాదమ్మ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన గుర్రపు రామయ్య మృతిచెందగా అతడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా కొండాపూర్ గ్రామానికి చెందిన మోతె వెంకటమ్మ మరణించగా ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన నాగపురి భాగ్యమ్మ రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటానని తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు గడ్డమీది సురేష్, పొలాపెల్లి రంజిత్‌రెడ్డి, కేశిరెడ్డి కర్ణాకర్‌రెడ్డి, షకీల్, మామిడాల లింగారెడ్డి, రంగు రమేష్, మాలోతు రాజు, నీల కర్ణాకర్, కొయ్యడ రాందాస్, బైరి సాయికుమార్, గ్రామ నాయకులు పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## విష్ణు దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న కడియం

*చిల్పూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త :*



చిల్పూరు మండలం శ్రీపతిపల్లి గ్రామదేవతను శనివారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి దర్శించుకున్నారు. గత ఆరునెలల క్రితం శ్రీపతిపల్లి గ్రామంలో కొండా దంపతులు సురేఖ మురళీ కొండ సినిమాను గ్రామంలో మొదలుపెట్టగా గ్రామంలోని దేవత విష్ణు దుర్గమ్మను దర్శనం చేసుకొని సినిమా సూపర్‌హిట్ కావాలని మొక్కులు అప్పగించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, శ్రీపతిపల్లి గ్రామ ప్రజలు తనకు ఓట్లు వేసి గెలిపించారని, అభివృద్ధి చేసే బాధ్యత తనపై ఉందన్నారు. గ్రామ ప్రజలు తన దగ్గరికి ఏసమస్య ఉన్నా వచ్చి కలిసినా పరిష్కరించే బాధ్యత నాదేనన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కార్యకర్తలు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రజాకళాకారులందరికి కల్చరల్ గుర్తింపు కార్డులు ఇవ్వాలి



నర్సంపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త

అర్హులైన ప్రజాకళాకారులందరికి కల్చరల్ గుర్తింపు కార్డులు ఇవ్వాలని తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి దామెర కృష్ణ అన్నారు. నర్సంపేటలో ఐత శ్రీకళ అధ్యక్షతన ప్రజానాట్యమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి గాన కోకిల అవార్డు గ్రహీత దామెర కృష్ణ హాజరై మాట్లాడుతై అర్హులైన ప్రజా కళాకారులు అందరికి కల్చరల్ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, బస్సులలో రైళ్లలో రాయితీ కల్పించాలని, వృద్ధ కళాకారులకు 6వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, అన్ని జిల్లాల్లో మినీ రవీంద్రభారతి కల్చరల్ భవనాలు నిర్మించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి గౌరవ అధ్యక్షులు గన్నావరం రమేషన, బికెఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కపెల్లి రమేష్, మియాపురం గోవర్ధన్, ప్రజా నాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షురాలు బత్తుల సుప్రియ, అముదాల సుమలత, పాలక కవిత, పవన్‌కుమార్, స్వప్న, హంస మంజుల, బోళ్ల హరిత, రాధిక, స్వరూప, ఎల్లాపురం భవాని, శనిగరపు రమ తదితరులు పాల్గొన్నారు.




## పాపన్నగౌడ్ 374వ జయంతి వారోత్సవాలు జయప్రదం చేయండి

**-మోకుదెబ్బ రమేష్‌గౌడ్ పిలుపు**

నర్సంపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త



ఈ నెల 18 నుండి 25 వరకు జిరగే తెలంగాణ తొలి దళిత బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతి వారోత్సవాలు జయప్రదం చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మొకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్ తెలిపారు. నర్సంపేట పట్టణంలో మోకుదెబ్బ పొలిట్బ్యూరో సమావేశం గోపగాని వెంకట్‌గౌడ్ అధ్యఓతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్‌గౌడ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఈ నెల 18 నుండి 25 వరకు ప్రతి మండల కేంద్రాలలో పాపన్న విగ్రహాల వద్ద లేని చోట పాపన్న చిత్రపటాల వద్ద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలను కలుపుకొని జయంతి కార్యక్రమం నిర్వహించాలన్నారు. సామాజిక న్యాయం జరగాలంటే రాజ్యాధికారం ఒక్కటే శరణ్యమని 356 సంవత్సరాల క్రితమే చాటి చెప్పిన యోధుడు పాపన్న అని పేర్కొన్నారు. హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని, జనగామ జిల్లాకు పాపన్న జిల్లాగా నామకరనం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు అమరవేణినర్సుగౌడ్, రాగుల సిద్దరాములుగౌడ్, ఏవి బాలేషంగౌడ్, బాలగాని సురేష్‌గౌడ్, కొండాపురం బాలరాజ్‌గౌడ్, ముత్యం నర్సింహులుగౌడ్, కొండగోని రవిగౌడ్, పశ్చిమడ్ల స్వామిగౌడ్, మంద రామారావుగౌడ్, గొడిశాల సదానందంగౌడ్, మద్దెల సాంబయ్యగౌడ్, మచ్చిక రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పంట ధ్వంసం

చెన్నారావుపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త

భూతగాదాలతో పత్తి పంటను ధ్వంసం చేసిన సంఘటన వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం కోనాపురం గ్రామంలో శనివారం జరిగింది. బాధితుడు నాగబోయిన కేలసం తెలిపిన వివరాల ప్రకారం గీసుగొండ మండలం శాయంపేటకు చెందిన గాదం అరుణతో గత కొంత కాలంగా భూతగాదాలు జరుగుతున్నాయి. తన కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి సుమారు 2.10 ఎకరాల పత్తి పంటను శుక్రవారం రాత్రి ధ్వంసం చేశారన్నారు. గత నెల 19న రాత్రి వచ్చి కొంత భాగం పత్తి పంటను, వరినారును ధ్వంసం చేసి, విద్యుత్ మోటరును బావిలో పడివేసి వెళ్లారన్నారు. దీంతో స్థానిక పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశానన్నారు. మళ్లి శుక్రవారం అరుణ తన కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి పత్తి పంటను పూర్తిగా ధ్వంసం చేశారు. పూత, కాత దశలో ఉన్న పత్తి పంటను, వరి నారు ధ్వంసం కావడంతో సుమారు రూ.80వేల నష్టం జరిగిందన్నారు. ధ్వంసమైన పత్తి పంట వద్ద బాధితుడి భార్య రోదించారు. పంట ధ్వంసం చేసిన వారి నుంచి ప్రాణ భయం ఉందని ఇప్పటికైనా తనకు న్యాయం చేయాలని కోరుతూ నర్సంపేట ఏసీపీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



## నాచినపల్లి గ్రామంలో పోచమ్మతల్లికి పూజలు

దుగ్గొండి, ఆగస్టు 10, ప్రభాతవార్త



మండలంలోని నాచినపల్లి గ్రామంలో పోచమ్మతల్లి దేవాలయంలో వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్మాత దాత మట్ల సుజాత రాజు దంపతుల ఆధ్వర్యంలో కళశ పూజ, చండిహోమం, నవగ్రహ పూజ, వేదమంత్రోచ్చరణల మధ్య ఉత్సవ వేడుకలు కొనసాగాయి. ఈ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రమేష్‌మూర్తి, సాగర్‌శాస్త్రి, నాగేంద్రస్వామి, భక్తులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న పనులను సకాలంలో పూర్తి చేయాలి

**-బిఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు డా.బానోతు సారంగపాణి**

నల్లబెల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త



మండలంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసి, పలు డిమాండ్లను పరిష్కరించాలని బిఆర్ఎస్ నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షులు బానోతు సారంగపాణి అన్నారు. శనివారం ఆయన మాట్లాడు తూ మహాత్మజ్యోతిరావుపూలే గురుకుల పాఠశాల సొంత భవనానికి నిధులు విడుదల చేయాలన్నారు. నాగరాజుపల్లి మీదుగా మేడపల్లి బీటీ రోడ్డు పనులకు త్వరగా పూర్తి చేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం నాటి తొలి ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ జ్యోతి కార్యక్రమంలో భాగంగా గౌరవ మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి, నల్లబెల్లి మండలంలోని మేడపల్లి గ్రామానికి తీసుకురావడం జరిగింది. మేడపల్లి గ్రామ వాస్తవ్యులుగా ఉన్న యశోద హాస్పిటల్ యాజమాన్యం చేత భూమిని దత్తత ఇవ్వడం జరిగిందని ఈ భూమిని సద్వినియోగం చేసే క్రమంలో శాసన సభ్యులుగా ఉన్న పెద్ది సుదర్శన్‌రెడ్డి సొంత మండలానికి మంజూరైనటువంటి మహాత్మజ్యోతిరావుపూలే బాలుర గురుకుల పాఠశాలకు దుగ్గండి మండలం గిర్నిబావిలో నడుస్తుండగా, నల్లబెల్లి మండలంలో సొంత భవనం నిర్మించాలని స్థలాన్ని ఇవ్వాల్సిందిగా ఆనాటి సిఎస్, ముఖ్యమంత్రి, కలెక్టర్‌లకు లెటర్లు పంపడం జరిగిందన్నారు. ఈ రోజు ఆ స్థలం గురుకులానికి ప్రభుత్వం కేటాయించడం హర్షనీయం, భవిష్యత్ అవసరాల దృష్ట్యా మండల అభివృద్ధికి ముందుచూపుతో అనేక రహదారులను మంజూరు చేయడం జరిగింది అందులో భాగంగా బీసీ గురుకుల పాఠశాలకు రవాణా సౌకర్యం ఉండాలని, బీటీ రోడ్డు కూడా నాగరాజుపల్లి మీదుగా మేడిపల్లికి మంజూరు చేయాలని ఆ ఆరోడ్డు పనులను పూర్తి చేయకపోవడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు రోడ్డు పనులు సత్వరంగా పూర్తి చేసి గురుకుల పాఠశాలకు సొంత భవనం నిర్మించడానికి నిధులు విడుదల చేసే విధంగా కృషి చేయాలని కోరారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శ

నర్సంపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త



పట్టణంలోని 11వ వార్డుకు చెందిన గోపు కొమురారెడ్డి(80) అనారోగ్యంతో మృతిచెందగా పలువురు ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చూకూరాలని నివాళ్లర్పించి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, పుట్టపాక కుమార్, కోడెం సారంగపాణి, సుంకరి శ్రీను, పెద్ది తిరుపతిరెడ్డి, ముకుందరెడ్డి, మహేందర్‌రెడ్డి, గోపు రాంరెడ్డి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు ఉద్యమ నేత డిఎస్ రామచంద్రరవు ఆశయ సాధనకు కృషి చేయాలి

నర్సంపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త

కమ్యూనిస్టు ఉద్యమ నేత డిఎస్ రామచంద్రరావు ఆశయ సాధనలో అందరు పని చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యాలయ కార్యదర్శిగా సిపిఐ పార్టీ రాష్ట్ర కోశాధికారి 50 సంవత్సరాలు పైబడి కమ్యూనిస్టు పార్టీకి సేవలు చేసిన రామ్‌చందర్ రావు ఉదయం మరణించడం జరిగింది. నర్సంపేట సిపిఐ కాలనీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా పంజాల రమేష్ మాట్లాడుతూ డిఎస్ రామచంద్రరావు మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు నిబద్ధతతో కూడిన క్రమశిక్షణతో ఎలాంటి మచ్చలేకుండా అనేక మంది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు సలహాలు సూచనలు ఇస్తూ తమ్మారెడ్డి సత్యనారాయణ, నల్లమల్ల గిరిప్రసాద్ దాసరి నాగభూషణరావు, సువరం సుధాకర్‌రెడ్డి, డా.కే.నారాయణ, చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శులుగా ఉన్న సందర్భాల్లో రాష్ట్ర పార్టీని కమ్యూనిస్టు పార్టీని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరింపచేసినటువంటి క్రమంలో పార్టీ యొక్క ఆర్థిక లావాదేవీలు ఓల్డ్ టైమర్ల సమస్యలు పరిష్కరం చేయుటలో చాగచక్యంగా వ్యవహరించి కమ్యూనిస్టు కార్యకర్తలు ఉత్సాహంగా పనిచేసే విధంగా వారిని ఉత్సాహపరుస్తూ కమ్యూనిస్టు ఉద్యమం బలోపేతం కావాలని కోరుకునే వారిలో రామచంద్రరావు ఒక్కరని కమ్యూనిస్టు పార్టీ కోసం అనేక సంవత్సరాలు క్రమశిక్షణతో పనిచేసిన రామచంద్రరావు ఆశయాలు ఆదర్శాంగా తీసుకొని కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ప్రతి ఒక్కరు ఆయన్ని ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కపెల్లి రమేష్, దామర కృష్ణ, గన్నవరం రమేష్, జిల్లా నాయకులు గడ్డం యాకయ్య, పాలక కవిత, గోవర్ధన్, మియాపురం నాగరాజు, బాదరబోయిన యాదగిరి అయితే యాకువు, మంజుల, యశోద, శ్రీకళ, దివ్య తదితరులు పాల్గొన్నారు.



## సర్ధార్ జయంతిని జయప్రదం చేయాలి

భూపాలపల్లి, ఆగస్టు10, ప్రభాతవార్త



సర్ధార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను జయప్రదం చేయాలని జయంతి నిర్వాహణ కమిటీ నాయకులు గాజర్ల అశోక్ పిలుపు ఇచ్చారు. శనివారం భూపాలపల్లి పట్టణంలోని సంఘమిత్ర కళాశాలలో సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకొని సన్నాహక కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంకు అన్ని కులాలకు చెందిన జిల్లా, పట్టణ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గాజర్ల అశోక్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న నాడు బహుజనులను ఐక్యం చేసి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం ఉద్యమించారని కొనియాడారు. ఆయన పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకొని బహుజనులంతా ఐక్యంగా తమ సమస్యలపై ఉద్యమించేందుకు సిద్ధం కావాలని కోరారు. ఈనెల 18న జరగనున్న జయంతి వేడుకలను ఘనంగా జరుపుకునేందుకు అన్ని కుల సంఘాల నాయకులు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో పలువురు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో ఆయుష్మాన్‌భవ ఆరోగ్య శివిర్‌మేళ

బచ్చన్నపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త :



ప్రభుత్వ ఆస్పత్రిలో ఆయుష్మాన్ భవ ఆరోగ్య శివిర్ ప్రోగ్రాం మెగా ఆరోగ్యమేళ నిర్వహించారు. ఆరోగ్యమేళాలో ప్రత్యేకంగా అన్నిరకాల స్పెషలిస్ట్ వైద్యులు వచ్చి మెగా క్యాంపుకు వచ్చిన ప్రజలందరికి అన్ని సేవలు అందించారు. అక్కడికి వచ్చిన ప్రజలందరికి కావాల్సిన రక్తపరీక్షలు, ఈసీజీ పరీక్షలు నిర్వహించి వారికి కావాల్సిన మందులన్నీ కూడా ప్రభుత్వం ఉచితంగా అందచేయడం జరిగిందని బచ్చన్నపేట ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ హెల్త్‌మేళా ప్రతీనెలా రెండో శనివారం నిర్వహిస్తామన్నారు. స్పెషలిస్ట్ వైద్యాధికారులు అందించే సేవలను బచ్చన్నపేట ప్రజలు అందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని తెలియచేశారు. అనంతరం మాట్లాడుతూ మన భారత ప్రభుత్వం అందించే ఆయుష్మాన్ భవ ప్రోగ్రాంలో భాగంగా ప్రతినెల రెండో శనివారం ఈ హెల్త్‌మేళా కార్యక్రమం నిర్వహిస్తుందని, ఈ హెల్త్‌మేళా కార్యక్రమంలో ప్రతీ వారం స్పెషలిస్ట్ వైద్యాధిఆరులతో ఆరోగ్యమేళ ప్రోగ్రాంను నిర్వహించాలని తెలియచేశారు. ఈఆరోగ్యమేళాలో పురుషులు, స్త్రీలు, పిల్లలు మొత్తం 126మంది పరీక్షలు నిర్వహించుకున్నారు. అందరూ కూడా వారికి కావాల్సిన యొక్క మందులను తీసుకున్నారని సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దీప్తి, డాక్టర్ సుప్రహదేజ డాక్టర్ సిద్ధి సుదర్శన్‌రెడ్డి, హెడ్‌నర్సులు, ఫార్మాసిస్ట్ బొడ్డు శ్రీనివాస్, హెల్త్ సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

## సోషల్ వెల్ఫేర్ స్కూల్ పేరెంట్స్ కమిటీ ఎన్నిక

**-చైర్మన్‌గా ఇల్లందుల రాణి, వైస్ చైర్మన్‌గా వేల్పుల కుమారస్వామి**

పర్వతగిరి, ఆగస్టు 10, ప్రభాతవార్త




పర్వతగిరి మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఓసీవో అపర్ణ అధ్యక్షతన శనివారం పేరెంట్స్ కమిటీ ఎన్నిక జరిగింది. ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఇల్లందరుల రాణి చైర్మన్గఆ ఎన్నిక కాగా వేల్పుల కుమారస్వామి వైస్ చైర్మన్‌గా నియమితులయ్యారు. చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు కమిటీ మెంబర్లు, మొత్తం 21 మంది ఎన్నికయ్యారు. పాఠశాలలో విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తూ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని ఎన్నికైన సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ స్వాతి, జ్యోత్స్న, ఐలపాక స్వప్న, వైష్ణవి, మహంకాళి యాదగిరి, ఉపేందర్, సింగారపు గోపాల్, అనిల్‌రావు, మాదాసి కృష్ణ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అశోక్ జన్మదిన వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్‌నాయకులు

రాయపర్తి ఆగస్టు 10 ప్రభాతవార్త :



పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు రాయపర్తి మండలం కొండాపురం గ్రామానికిచెందిన కాంగ్రెస్ మండల నాయకులు మాదారపు అశోక్ జన్మదిన వేడుకలను శనివారం కొండాపురం పరిసర ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు అశోక్ జన్మదినం సందర్భంగా కేక్ కట్‌చేయించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, మండల ముఖ్యనాయకులు మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, ముద్రబోయిన వెంకన్న, ఉల్లెంగల యాదగిరి, వల్లపు కుమార్, ఓరుగంటి వెంకన్న, ఉల్లెంగుల నర్సయ్య, శేఖర్, మునావత్‌రవి, మల్యాల నరసింహమూర్తి, యూత్‌నాయకులు పీరని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకులవాడలో... సమస్యల తిష్ట

పరకాల- ప్రభాతవార్త:



ఏళ్ల తరడబడి సమస్యలు తిష్ట వేసిన పట్టించుకునే వారు లేకపోవడంతో సమస్యలు అలాగే మిగిలిపోతున్నారు. తప్పా పరిష్కారం కావడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఎన్నికలప్పుడు మాత్రం నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు తమ దగ్గరికి వచ్చి మీ సమస్యలు మా సమస్యలు కావా అంటూ వాటి పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని చెప్పటమే తప్పా సమస్యలు పరిష్కరించడంలో దృష్టి సారించడం లేదని పరకాల పురపాలక సంఘం 12వ వార్డు పరిధిలోని ఆకులవాడ కాలనీకి చెందిన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో సీసీ రోడ్లు డ్రైనేజీ సరిగ్గా లేకపోవడంతో వర్షాకాలంలో అయితే ఇంటి నుంచి పనుల నిమిత్తం బయటికి వెళ్లాలని జంకుతున్న పరిస్థితి ఏర్పడింది. మట్టి రోడ్డు ఉండడంతో వర్షం నీళ్లు రోడ్డుపై నిల్వ ఉండి రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందని ఆ కాలనీ ప్రజలు వాపోతున్నారు. అలాగే మురికి కాల్వలు సరిగ్గా లేకపోవడంతో రాకపోకలకు అంతరాయంగా ఏర్పడింది. వయసు పైబడిన వారు, పిల్లలు బయటికి వెళ్తే రోడ్డుపై వర్షపు నీరు నిల్వ ఉండడం... మరోపక్క రోడ్డు చిత్తడి చిత్తడిగా మారడంతో ప్రమాదవశాత్తు కింద పడి పోయే అవకాశాలు లేకపోలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**-నాయకులు, అధికారులకు తెలిపిన ఫలితం సున్నా....**

ఆకుల వాడ కాలనీలో సీసీ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణం విషయం స్థానిక కౌన్సిలర్‌కు తెలిపిన ఫలితం లేదని వాపోతున్నారు. గతంలో సీసీ రోడ్డు వేయాలని అనేక సార్లు ప్రజాప్రతినిధికి విజ్ఞప్తి చేసిన ఫలితం లేకుండా పోయిందని ఆ ప్రాపంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో వర్షపునీరు నిల్వ ఉండడంతో దోమలు అధికమై వ్యాధుల భారిన పడే అవకాశాలు లేకపోలేదని ప్రజలు పేర్కొంటున్నారు. ప్రజల సమస్య తమ సమస్యగా భావించే నాయకులు, ప్రజాప్రతినిధులు ఆకులవాడలో నెలకొన్న సమస్యలు కనిపించడం లేదా అని ప్రశిస్తున్నారు. ఇప్పటికైనా కౌన్సిలర్ సంబంధిత అధికారులు స్పందించి కాలనీ సమస్యలు పరిష్కరించాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.

## నాటుసార పట్టివేత ఒకరిపై కేసు నమోదు

పరకాల, ఆగస్టు 10, ప్రభాతవార్త



పరకాల ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శాయంపేట మండలం పెద్దకోడపాక గ్రామ శివారు నాటుసారాను తరళిస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. ఎక్సైజ్ సిఐ తాతాజీ ఆధ్వర్యంలో సిబ్బంది రూట్ వాచ్ చేయగా గంగిరేణిగూడెం గ్రామానికి చెందిన గుగులోతు రాజు అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనాంపై గుడుంబాను తరళిస్తూ పట్టుబడ్డారు. అతని వద్ద 20 లీటర్ల గుడుంబా, ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసిన ఎక్సైజ్ పోలీసులు అతనిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. నాటుసారా గుడుంబాను అమ్మినా, రవాణా చేసిన చట్టరిత్యా నేరమని, అలాంటి వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ తాతాజీ తెలిపారు. ఎస్ఐ సులోచన, కానిస్టేబుల్ కుమార్‌లు పాల్గొన్నారు.




**జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ**

## విజయ దండోరాకు తరలిరావాలి

భూపాలపల్లి, ఆగస్టు10, ప్రభాతవార్త



హైదరాబాద్‌లో ఈనెల13న జరిగే విజయ దండోరాను మోగించటం జరుగుతుందని ఎంఆర్‌పిఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అద్యక్షులు బట్టు విజయ్‌కుమార్ వెల్లడించారు. శనివారం పట్టణంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ మూడు దశాబ్దాల నిర్విరామ త్యాగపూరిత పోరాటాల ఫలితంగా మాదిగ జాతికి విజయాన్ని అందించిన ఉద్యమ నేత మంద కృష్ణమాదిగకు లక్ష డప్పులతో స్వాగతం పలికేందుకు యావత్ మాదిగ జాతి ఈనెల 13న హైదరాబాద్ చేరుకోవాలని పిలుపు ఇచ్చారు. గత మూడు దశాబ్దాల నుంచి ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ సాధన కోసం సుధీర్ఘ పోరాటం నడిపించి భారత అత్యున్నత న్యాయస్థానం ద్వారా విజయాన్ని అందించిన మంద కృష్ణమాదిగ ఈనెల 13న హైదరాబాద్ గడ్డపై అడుగిడుతున్న సందర్భంగా ఘనంగా స్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ కోరుకున్న సామాజిక న్యాయం కోసం న్యాయమైన వాటా కోసం మూడు దశాబ్దాల ఉద్యమ క్రమంలో జరిగిన ఎన్నో ఇబ్బందులు నిందులు అవమానాలు బరించి జైలు మరణాలు అన్నింటిని నిబ్బరంగా ఎదుర్కొన్న నాయకులు మంద కృష్ణమాదిగ అన్నారు. ఈనెల 13న జరిగే విజయ దండోరాను విజయవంతం చేయాలని కోరారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ వేతనాలు అమలు చేయాలి

భూపాలపల్లి, ఆగస్టు10, ప్రభాతవార్త



కాంట్రాక్ట్ కార్మికులకు కోలిండియా మాదిరిగా హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని మానిరింగ్ కమిటీ సభ్యులు పులి రాజారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం రాంచీలో జరిగిన మానిటరింగ్ కమిటీ సమావేశంలో బిఎంఎస్ తరపున హాజరైన పులి రాజారెడ్డి వివిధ డిపార్ట్‌మెంట్‌లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతన ం చెల్లింపు విషయంలో చర్చించారు. రాంచీలో జరిగిన సమావేశంలో బిఎంఎస్, హెచ్‌ఎంఎస్, ఏఐటియుసి, సీఐటియు ప్రతినిధులు హాజరయ్యారు. హైపవర్ కమిటీ వేతనాల ప్రకారం సామాజిక భద్రత, సీఎంపీఎఫ్, ఈఎస్ఐ, పిఆఎల్‌ఆర్‌ఎస్, పిహెచ్‌డి, ప్లేడే మరియు పర్మినెంట్ కార్మికులకు అమలు చేస్తున్న విధంగా మౌళిక సదూపాయాలు అమలు చేయాలని పులి రాజారెడ్డి యాజమాన్యంను డిమాండ్ చేయటం జరిగింది.

## సేవాలాల్ విద్యార్ధి సేన రాష్ట్ర అధ్యక్షులుగా సంతోష్‌నాయక్

భూపాలపల్లి, ఆగసుటన10, ప్రభాతవార్త



సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులుగా గుగులోత్ సంతోష్‌నాయక్ నియామకం అయ్యారు. హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లోని బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర మహాసభలో సంతోష్‌నాయక్‌ను ఎన్నుకున్నారు. సేవాలాల్ విద్యార్థి సేనలో 2015లో నుంచి పనిచేస్తూ కాకతీయ యూనివర్సిటి, ఉమ్మడి వరంగల్ జిల్లా విద్యార్థి సేన అద్యక్షులుగా పనిచేశారు. ఎంతో క్రమశిక్షణతో గిరిజన విద్యార్థుల సమస్యల మీద నిరంతరం పోరాటం చేస్తున్న సంతోష్‌నాయక్‌ను రాష్ట్ర అద్యక్షులుగా ఎన్నికయ్యారు. తన ఎన్నికకు సహకరించిన వ్యవస్థాపకులు ప్రేమ్‌చంద్‌నాయక్, అంగోత్ రాంబాబునాయక్, చిన్నబాబు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆయిల్‌ఫామ్‌సాగుతో అధిక లాభాలు

**-జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు**

మహబూబాబాద్,ఆగస్టు10,(ప్రభాతవార్త



ఆయిల్‌ఫామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి కొర్ర అభిమన్యుడు తెలిపారు. శనివారం జిల్లా హార్టికల్చర్ అధికారి జినుగు మరియన్నతో కలసి వారు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో ఆయిల్‌ఫామ్ సాగుకు అనువైన నెలలు, వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయన్నారు. ప్రతి ఏటా ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయలకు పైగా విదేశీ మారకద్రవ్యాన్ని ఖర్చుచేసి పామాయిల్‌నూనెను దిగుమతి చేసుకుంటుందని అన్నారు. మన దగ్గర ఉండే వేరుశనగ, ప్రొద్దుతిరుగుడు, నువ్వులు, ఆవాలు, కుసుమలు తదతర నూనెగింజల పంటల నుండి నూనె రూపంలో 300కేజీలు మాత్రమే ఎకరానికి దిగుబడి వస్తుందని ఆయిల్‌ఫామ్ సాగుతో ఒక ఎకరానికి 2వేల కేజీల నూనె దిగుబడులు వస్తున్నాయన్నారు. మన జనాభా ప్రకారం రోజువారి అవసరాల కోసం సగటు మనిషి సంవత్సరానికి 10కేజీల నూనెకు పైగా వినియోగిస్తున్నారని అన్నారు. స్వయం సమృద్ధి సాధించుటకు అందరికి అందుబాటులో అత్యధిక పోషక విలువలున్న సురక్షితమైన పామాయిల్ అందుబాటులో ఉంచుటకు, విదేశీ మారక ద్రవ్యం ఖర్చు తగ్గించుటకు ప్రభుత్వం పెద్ద ఎత్తున పామాయిల్ సాగును ఏకరానికి 50వేలకు పైగా మొక్కలు, బిందు సేద్యం, యాజమాన్యం, అంతర పంటల సాగులకు కలిపి నాలుగు సంవత్సరాలకు రాయితీ కల్పించి ప్రోత్సహిస్తుందన్నారు. ఆయిల్‌ఫామ్ టన్ను గెలల ధర రూ.13,820ఉందని, ఇప్పటి వరకు గత నాలుగు సంవత్సరాలలో ఎప్పుడు 10వేలకు పడిపోలేదని ప్రభుత్వం టన్నుకి రూ.15వేలు ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. 2022సంవత్సరంలో ఉక్రెయిన్-రష్యా యుద్ధం వలన ప్రొదుతిరుగుడు నూనె దిగుమతి కాలేదని ఆసమయంలో టన్ను ఆయిల్‌ఫామ్ గెలల ధర రూ.20వేలకు పైగా పలికిందన్నారు. రైతాంగం బై బ్యాక్, మార్కెటింగ్, ప్రాసెసింగ్, రవాణా, ఆయిల్‌ఫామ్ చట్టం తదితర వసతులు ఉన్న ఆయిల్‌ఫామ్ పంట సాగుచేసి పంట మార్పిడి ద్వారా సమస్త రైతులందరూ ఒక ఎకరానికి రూ.లక్ష వరకు ఆదాయం పొంది ఆర్థికంగా ఎదగాలని వారు జిల్లా రైతంగానికి విజ్ఞప్తి చేశారు.

**మహబూబాబాద్ వార్త**

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

## ఘనంగా పుంజాల శివశంకర్ 95జయంతి వేడుకలు

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగస్టు10,(ప్రభాతవార్త



జస్టిస్ పుంజాల శివశంకర్ 95వ జయంతి వేడుకలను శనివారం మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు మద్దెల రమేష్‌పటేల్ మాట్లాడుతూ బడుగు,బలహీన వెనుకబడిన కులాల వారి రిజర్వేషన్ కోసం నిరంతరం పోరాడి సాదించిన మహనేత శివశంకర్ అని కొనియాడారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి న్యాయశాస్త్ర పట్టా పొంది దేశంలో అనేక ఉన్నత పదవులను అదిరోహించారన్నారు. ఈ సందర్భంగా వారి సేవలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నూరుకాపు ఉద్యోగసంఘం జిల్లా అధ్యక్షుడు జన్నారెడ్డి శ్రీనివాసపటేల్, జిల్లా యువజన అధ్యక్షుడు పిట్టల శ్రీకాంత్‌పటేల్, నాయకులు ఆవుల కుమారస్వామి, పడాల శ్రీనివాస్, చంద్రశేఖర్, ఉపేందర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మోటర్లకు కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలి

**-విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా చూసుకోవాలి**

**-తొర్రూరు డిఈ మధుసూదన్**

మరిపెడ,ఆగస్టు10,(ప్రభాతవార్త



రైతులు విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మోటార్లు కాలిపోకుండా ఉండేందుకు కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్‌శాఖ తొర్రూరు డిఈ మధుసూదన్ రైతులకు సూచించారు. సిఎండి ఆదేశాల మేరకు శనివారం మరిపెడ మండలంలోని చిల్లంచెర్ల గ్రామంలో విద్యుత్‌శాఖ పొలంబాట కార్యక్రమంలో సబ్‌డివిజన్ ఏడిఈ లోకేనాథ్‌రెడ్డితో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో తరుచూ హెచ్చుతగ్గులు అవుతుంటాయని రైతులు కెపాసిటర్లు అమర్చకపోవడంతో మోటర్లతోపాటు ట్రాన్స్‌ఫార్మర్‌లపై అధికబారం పడి కాలిపోతుంటాయని అన్నారు. విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా ఉండేందుకు స్టార్టర్‌లకు ప్లాస్టిక్ డబ్బాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదేవిధంగా పంట పొలాల్లో విద్యుత్ స్తంభాల మధ్య లూజ్‌లైన్, వంగిని విద్యుత్ పోల్స్ లేకుండా పొలంబాట కార్యక్రమంలో సరిచేయనున్నట్లు తెలిపారు. సిఎండి ఆదేశాల మేరకు మరిపెడ, ఎల్లంపేట, చిన్నగూడూరు సెక్షన్‌లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లంపేట ఎఈ అజయ్, సబ్ ఇంజనీర్ రుబినా, లైన్‌మెన్ వెంకన్న, రైతులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ గుడి వద్ద ఏర్పాట్లు పూర్తి

మరిపెడ,ఆగస్టు10,(ప్రభాతవార్త

మున్సిపాలిటి పరిధిలోని సీతరాంపురం కాలనీ శివారులోని ముత్యాలమ్మ గుడి పరిసర ప్రాంతంలో ఏర్పాట్లు పూర్తిచేసినట్లు వార్డు కౌన్సిలర్‌లు పానుగోతు సుజాత వెంకన్న, రేఖ లలితవెంకటేశ్వర్లు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ గుగులోతు సింధూరరవినాయక్, కమిషనర్ నాయిని వెంకటస్వామిల సహకారంతో ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్‌అసిస్టెంట్ గుగులోతు వీరన్న తదితరులు పాల్గొన్నారు.



## బాల్యతండాలో హెల్త్‌క్యాంప్

కురవి,ఆగస్టు10,(ప్రభాతవార్త



కురవి పిహెచ్‌సి ఆధ్వర్యంలో మండలంలోని నేరడ గ్రామ శివారు బాల్యతండాలో శనివారం హెల్త్‌క్యాంపు నిర్వహించినట్లు వైద్యాధికారి డాక్టర్ రూప్సీ తెలిపారు. ఈ సందర్భంగా తండా వాసులకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశామని అన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాదుల నేపథ్యంలో ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. చుట్టుప్రక్కల నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్, శ్రీహరి, గీత, నీరజ, ఏఎన్ఎం స్వరూప, ఆశా కార్యకర్తలు, తండావాసులు పాల్గొన్నారు.

## పైలేరియా నిర్మూలనకు కృషిచేయాలి

**-ఇంచార్జ్ డియంహెచ్‌వో మురళిధర్**

మహబూబాబాద్,ఆగస్టు10,(ప్రభాతవార్త



పైలేరియా నిర్మూలనకై ప్రతి ఒక్కరు కృషిచేయాలని జిల్లా ఇంచార్జ్ డియంహెచ్‌వో జి.మురళిధర్ సూచించారు. శనివారం జిల్లాలోని ముల్కనూరు పిహెచ్‌సి ఆధ్వర్యంలో గ్రామంలో అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు పైలేరియా నిర్మూలనపై అవగాహన కల్పించారు. వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉంటూ పైలేరియా సమస్యతో బాధపడుతున్న వారందరికి తప్పకుండా మాత్రలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధీర్‌రెడ్డి, ప్రొగ్రాం ఆఫీసర్‌లు డాక్టర్ లక్ష్మినారాయణ, డాక్టర్ రాజ్‌కుమార్‌జాదవ్, ఎస్‌యువో రామకృష్ణ, హెచ్.ఈ పురుషోత్తం, పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగులకు వీల్‌చైర్‌ల పంపిణీ

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగస్టు10,(ప్రభాతవార్త

మున్సిపాలిటి పరిధిలోని స్థానిక లెనిన్‌నగర్‌లో శనివారం పాస్టర్ పత్తిపాల్ గారి కావనెంట్ చర్చ్ ప్రాంగాణంలో ఐపిఎం జిల్లా లీడర్ బి.సేవియా ఆధ్వర్యంలో దివ్యాంగులకు వీల్‌చైర్‌లను పంపిణీ చేశారు. శనివారం మున్సిపాలిటి చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్నల చేతుల మీదుగా పంపిణీ చేశారు. పూర్తిగా నడవలేని 19మంది దివ్యాంగులకు వీల్‌చైర్‌లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఎం.టి కె.ఎలియా, పాస్టర్స్ ఫెలోషిప్ సెక్రటరి నక్క గణేష్, ఎన్.ఎం జి.అబ్రహం, మోషే, శేఖర్, జాషువా తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటు

**-కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి**

శాయంపేట, ఆగస్టు 10, (ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి కళ్లు ఉండి కూడా చేడలేకపోతున్నారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శాయంపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. పదేళ్ళ అధికారం అనుభవించి, ఓటమి అనంతరం తన సొంత కార్యకర్తలను కూడా కలసి భరోసా ఇవ్వలేని మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వంపై విమర్శలు సిగ్గు చేటు అన్నారు. రైతులకు అధికారంలోకి వచ్చిన వెంటనే లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి పదేళ్ళ అధికారాన్ని అనుభవించి పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ చేయని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే దేశానికి ఆదర్శంగా ఆదర్శంగా రైతు రుణమాఫీ చేస్తూ సాంకేతిక సమస్యలున్న వారికి సైతం పరిష్కారం చూస్తుంటే అవగాహన లేకుండా మాట్లాడడం వారి విజ్ఞతకే వదిలేస్తామన్నారు. గత ప్రభుత్వం రైతుబందు ఇష్టానుసారంగా ఇచ్చి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పథక అమలుపై రైతులతో మాట్లాడి అభిప్రాయ సేకరణ తీసుకొని విధి విధానాలు ఖరారు చేస్తున్న సమయంలో పథకం ఎత్తివేసే కుట్ర జరుగుతుందని అనడం ఏంటని ప్రశ్నించారు. ప్రజలకు కలవలేని పార్టీలపై నిలకడ లేని మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి తమ ఉనికిని చాటుకోవడానికి ఇలా మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. గెలుపోటములతో సంబంధం లేకుండా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో కలిసి ప్రజలతో మమేకమై ఉండడమే తమ ఎజెండా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చిందం రవి, నిమ్మల రమేష్, ప్రపంచరెడ్డి, రాజేందర్, రాజు, కుమారస్వామి, చిరంజీవి, జగన్, రవీందర్, రాజయ్య, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ 10వ తరగతి,ఇంటర్మీడియేట్‌లో ప్రవేశాలు

నెల్లికుదురు, ఆగస్టు 10, ప్రభాతవార్త

తెలంగాణ ఓపెన్‌స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఓపెన్ 10వ తరగతితోపాటు ఇంటర్లో ప్రవేశాలు ఈ నెల 8వ తేది నుండి ప్రారంభమై సెప్టెంబర్ 10వరకు కొనసాగనున్నట్లు నెల్లికుదురు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎచ్ఎం,ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ జీవన్‌కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ...పాఠశాల మధ్యలో బడిమానేసిన వారు,రెగ్యులర్‌గా చదువుకోవడానికి వీలు కాని వారు,10వ తరగతి పాసై ఒక సంవత్సరం తరువాత ఓపెన్ స్కూల్ ద్వార ఒకే సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసుకొవచ్చునని,ఈ అవకాశాన్ని అర్హత కలిగిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఆసక్తి కలిగిన అభ్యర్థులు వివరాల కోం స్టడి సెంటర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సంబందించిన ఈ ఫోన్‌నెంబర్లను సంప్రదించవచ్చునని సూచించారు. ఫోన్‌నెంబర్లు 9908234819,9701575227.

## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

చెన్నారావుపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్క శంకరయ్య శుక్రవారం అనారోగ్యంతో బాదపడుతూ మృతిచెందాడు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మొగిళి వెంకట్‌రెడ్డి స్వగృహానికి చేరుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం వారి కుమారులు లక్క కుమారస్వామి, లక్క విజయ్‌లను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మాజీ ఎంపిపి వీరారెడ్డి, మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, తూటి రమేష్, నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరె కుమారస్వామి, కుండె కుమారస్వామి, జోరు వీరయ్య, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్లపల్లి నర్సయ్యగౌడ్, పులిశేరు రాజేందర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, మైనార్టీ సెల్ మండల ఉపాధ్యక్షులు షేక్ కయాజ్, కందిక ప్రవీణ్‌కుమార్, తోట రామ ప్రతాప్‌రెడ్డి, బోనగిరి సారయ్య, ఆకుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వయనాడ్ సహాయనిధికి గిర్నిబావిలో విరాళల సేకరణ

దుగ్గొండి, ఆగస్టు 10, ప్రభాతవార్త



కేరళలోని వయనాడ్‌లో కొండ చర్యలు విరిగినపడి వందలాది మంది ప్రాణాలు కోల్పోవడంతో మండలంలోని గిర్నిబావిలో శనివారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కారన్యదర్శి శోభన్ మాట్లాడుతూ కొండ చర్యలు విరిగిపడిపోవడంతో అపార నష్టం జరిగిందన్నారు. కష్టకాలంలో కెరళాకు అండగా నిలుద్దామన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు కుమారస్వామి, జిల్లా అధ్యక్షులు, పుచ్చకాయల కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు చల్లా నర్సింహారెడ్డి, సుధాకర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్ బాధితుడికి అప్పగింత

చెన్నారావుపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త



పోగొట్టుకున్న ఫోన్‌ను పోలీసులు రిగి బాధితుడికి శనివారం అందించారు. మండలంలోని గురిజాల గ్రామానికి చెందిన రవీందర్ అనే వ్యక్తి ఏప్రిల్ 30న తన ఫోన్‌ను పోగొట్టుకోగా వెంటనే చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ వారిని ఆశ్రయించి అరుణ్ ఆధ్వర్యంలో సిబ్బంది సిఈఐఆర్ పోర్టల్ ఆధారంగా చేసుకొని వెతికి గుర్తించారు. ఈ మేరకు నెకొకండ సిఐ చంద్రమోహన్, చేతుల మీదుగా అట్టి ఫోన్ బాధితుడికి అందించారు. ఫోన్ వెతికి పెట్టడంలో కీలక పాత్ర పోషించిన కానిస్టేబుల్ జగదీష్‌ని సిఐ అభినందించారు. కాగా మొబైల్ తనకు అప్పగించిన పోలీసులకు బాధితుడు రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు.

## మౌళిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

నల్లబెల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త



రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో మౌళిక వసతుల కల్పనతో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నారక్కపేట గ్రామంలో శనివారం పోచమ్మతల్లి దేవాలయ ప్రాంగణంలో సీసీ రోడ్డు పనులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో మౌళిక వసతుల కల్పన కోసం ఎమ్మెల్యే దొంతి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశారని దానికి అనుగుణంగా దశల వారిగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాబోయే పోచమ్మ పండుగ, బోనాల పండుగకు గ్రామస్తుల సహకారంతో సీసీ రోడ్డు పనులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారు శేఖర్‌గౌడ్, స్థానిక నాయకులు రాహెసాబ్, కవితలు పాల్గొన్నారు.

## మైక్రో ఏటీఎం ద్వారా పాస్‌బుక్ ప్రింటర్ సేవలను ప్రారంభించిన మేనేజర్


నెక్కొండ, ఆగస్టు 10, ప్రభాతవార్త



మండలంలోని నెక్కొండ బ్రాంచి అప్పాలరావుపేట గ్రామంలో బ్యాంక్ మిత్ర వద్ద మమత వద్ద పాస్‌బుక్ ప్రింటింగ్‌ను నెక్కొండ బ్రాంచ్ మేనేజర్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైక్రో ఏటిఎం ద్వారా పాస్‌బుక్ ప్రింటింగ్ సేవలు వ్వే విధంగా టెక్నాలజీ అభివృద్ధి చేసిన ఐరిక్స్ టెక్నాలజీ సంస్థను ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగ గ్రామం నందు శ్రీ ఖాతాదారుడు ఉచితంగా పాస్‌బుక్ సేవలు పొందవచ్చునని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐరిక్స్ వరంగల్ ఇంచార్జి పసునూరి శోభన్, ఐరిక్స్ సంస్థ ఛానల్ మేనేజర్ కక్కెర్ల అనిల్, బ్యాంకుమిత్ర సూర్య, సీఏలు స్వప్న, విజయ్‌లు పాల్గొన్నారు.

## మండలంలో హర్‌ఘర్ తిరంగా అభియాన్

దేవరుప్పుల, ఆగస్టు 10 ప్రభాతవార్త :



దేవరు ప్పుల మండలకేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు కాసాని సత్తయ్య అధ్యక్షతన హర్ ఘర్ తిరంగ అభియాన్ మండల సమావేశం శనివారం నిర్వహిం చారు. ఈసమా వేశానికి ముఖ్య అతిథులుగా పాల కుర్తి నియోజకవర్గ కోకన్వీనర్ సుంకరనేని కోటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు దుబ్బ రాజశేఖర్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ పిలుపుమేరకు ఈనెల 13వ తేదీనుంచి 15వ తేదీ వరకు ప్రతీ ఇంటిపై మన జాతీయ జెండాను ఎగురవేయాలని, రెపరెపలాడుతున్న మువ్వెన్నెల జెండా గర్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలని పిలుపునిచ్చారు. అనంతరం దేవరుప్పుల గ్రామానికి చెందిన స్వాతంత్ర్యసమరయోధులు స్వర్గీయ మచ్చ పాపిరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్, జిల్లా సీనియర్ నాయకులు పెద్దగోని రాజు, మండల ఉపాధ్యక్షుడు గణేష్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి సంగీరాజు, మండల నాయకులు భాస్కర్, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు అన్వేష్, భిక్షపతి, రమేష్, పాషా పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో పొలంబాట

దంతాలపల్లి,ఆగస్టు 10, ప్రభాతవార్త



మండలంలోని రేపోణి గ్రామంలో స్వచ్ఛదనం..పచ్చదనం కార్యక్రమంలో బాగంగా విద్యుత్ భద్రత సూత్రాలపై రైతులకు విద్యుత్ ఏడి మధుసూదన్,ఏఈ ప్రవీణ్‌లు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....రైతులు విద్యుత్ భద్రత నియమాలు పాటిస్తే ఏలాంటి ప్రమాదాలు జరుగవని,అధిక లోడు ఉన్న ట్రాన్స్ ఫార్మర్లను గుర్తించి అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తామన్నారు.అనంతరం రేపోణి సబ్‌స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో లైన్‌మెన్ రవీందర్‌రెడ్డి,లైన్ ఇన్ప్ పెక్టర్ వేమన,విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాదతో రైతు ఆత్మహత్య

ఇనుగుర్తి, ఆగస్టు 10, ప్రభాతవార్త



అప్పుల బాద తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది.స్థానిక ఎస్సై మరళీధర్ రాజు తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని కోమటిపల్లి పరిధికి చెందిన కోక్యతండావాసి జాటోతు రమేష్ (36) వ్యవసాయం చేస్తూ జీవించేవాడని, అతనికి బార్య జ్యోతి ఇద్దరు కుమారులు అరుణ్ ,తరుణ్‌లతోపాటు కూమార్తె తేజశ్రీ ఉన్నారు.తనకున్న కొద్దిపాటి వ్యవసాయంతోపాటు కొంత భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తుండగా వ్యవసాయం కోసం చేసిన ఆర్థిక ఇబ్బందుల వలన అర్థరాత్రి సమయంలో ఇంట్లో ఉరివేసుకుని చనిపోవడం జరిగిందని,కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పిడిఎస్ బియ్యం స్వాధీనం : ఎస్సై

నెల్లికుదురు, ఆగస్టు 10, ప్రభాతవార్త



నెల్లికుదురు పరిసర గ్రామాల్లోని లబ్దిదారుల నుండి పిడిఎస్ బియ్యంను సేకరించి హనుమాన్ నగర్ తండా శివారు తారసింగ్ బావితండాలోని ఓ రైస్ మిల్లు దళపతి ఏసువర్మతో కలిసి నెల్లికుదురుకు చెందిన ఇద్దరు వ్యక్తులు అజయ్,తుంపిల్ల ఉపేందర్‌లు మిల్లువద్దకు 35క్వి బియ్యం తరలిస్తుండగా ఉపేందర్ ఇంటివద్ద పట్టుకుని,ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినటు ఎస్సై రమేష్‌బాబు తెలిపారు.

## సైడు కాలువ నిర్మాణ పనులు ప్రారంభం

చెన్నారావుపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త



మండలంలోని కాల్‌నాయక్‌తండా గ్రామంలో సైడు కాలువ నిర్మాణ పనులు శనివారం ప్రారంభమయ్యాయి. మాజీ జడ్పిటిసి పత్తినాయక్ 2.50 లక్షల నిధులతో సైడ్ డ్రైనేజ్ పనులను మాజీ సర్పంచ్ రజిత వీరన్ననాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గుగులోతు రవి, యాకుబ్, భద్రు, బానోతు బిక్కు, ఆంగోతు గోవింద్, లావుద్య తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ఢీకొని వృద్ధురాలు మృతి

**చిట్యాల, ఆగస్టు 10, ప్రభాతవార్త**

మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన పర్లపెల్లి ఒదమ్మ(68) ట్రాక్టర్ ఢీకొని మృతిచెందగా మరో వృద్ధుడు బోయిని రాజయ్యకు తీవ్ర గాయాలైన సంఘటన శనివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పర్లపెల్లి ఒదమ్మ, బోయిని రాజయ్యలు చెట్టు కింద కూర్చోని కబుర్లు చెప్పుకుంటున్న క్రమంలో అదే గ్రామానికి చెందిన పార్లపల్లి దిలీప్ ట్రాక్టర్ టిఎస్ 03 ఈజె 2821 నంబర్ గల ట్రాక్టర్‌పై గిన్నారపు లక్కీ అనే స్టూడెంట్ అతివేగంగా వెళ్ళి వృద్ధులిద్దరిని ఢీకొట్టిందని గ్రామస్తులు తెలిపారు. ఈ సంఘటనలో ఒదెమ్మకు తీవ్ర గాయాలు కావడంతో స్థానిక సివిల్ ఆస్పత్రికి చికిత్స అనంతరం వైద్యుల సూచన మేరకు ఎంజీఎంకు తరలించినట్లు తెలిపారు. చికిత్స పోందుతూ ఒదమ్మ మృతి చెందనట్లు చెప్పారు. రాజయ్య తీవ్ర గాయాలు కావడంతో ఎంజీఎంలో చికిత్స అందిస్తున్నారు. అయితే ఈ ప్రమాద సమయంలో ట్రాక్టర్‌కు ఇరువైపులా ఓనరు పర్లపల్లి దిలీప్, కలికోట శ్రీధర్ బాబులు మద్యం సేవించి ఉన్నట్లు చెప్పారు. మృతురాలు ఒదెమ్మ భర్త రాజ పోచయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రావన్ కుమార్ తెలిపారు.



# నేరాలు-దారుణాలు

# విద్యుత్ ఘాతంతో యువకుడు మృతి

**మల్హార్‌రావు, ఆగస్టు 10, ప్రభాతవార్త**



మండలంలోని కొయ్యూరు గ్రామానికి చెందిన చెలిమల వెంకట్ రెడ్డి(38) అనే యువకుడు శుక్రవారం రాత్రి విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. గ్రామంలో ఎరువులు, పురుగుమందులు వ్యాపారం నిర్వహించే వెంకట్‌రెడ్డి శుక్రవారం రాత్రి సమయంలో గృహ అవసరాల కోసం ఇంటిలోని కరెంటు మోటర్‌ను ఆన్ చేస్తున్న క్రమ ంలో స్టార్టర్‌కు విద్యుత్ సంఫరా జరిగి వెంకట్‌రెడ్డి ఒక్కసారిగా కుప్ప కూలిపో యా డు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన చికిత్స కోసం ప్రయత్నించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు బిడ్డలు ఒక కొడుకు ఉన్నారు. వ్యాపార రీత్యా స్థానికులతో స త్సం బంధాలు కలిగిన వెంకట్ రెడ్డి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# దండోరా యాత్రను విజయవంతం చేయండి

## ఎమ్మార్పిఎస్

**భీమదేవరపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త :**



ఎమ్మార్పిఎస్ విజయ దండోరా యాత్రను విజయవంతం చేయాలని రాష్ట్ర మహిళా ఎమ్మార్పిఎస్ అధ్యక్షురాలు జేపీ లతా మాదిగ పిలుపునిచ్చారు. శనివారం రోజున ఎమ్మార్పిఎస్ హుస్నాబాద్ ఇంచార్జ్ మాట్లా వెంకటస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 13న ఎస్సీ వర్గీకరణ రథసారధి మంద కృష్ణ మాదిగ ఢిల్లీలో విజయకేతనం ఎగురవేసి హైదరాబాదులో అడుగెడుతున్న మహనీయుడికి విజయ దండోరాతో ఘనస్వాగతం పలకాలని మాదిగ ఉపకులాల అందరూ పాల్గొని విజయవంతం చేస్తూ స్వాగతంచాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మందరాజు జిల్లా ఎమ్మెస్పీ పార్టీ అధ్యక్షులు బండారు సురేందర్ ఎమ్మార్పిఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి బొడ్డు శాంతి కుమార్, హుస్నాబాద్‌ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు కోలుగూరి అశోక్, ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు నక్క సునీల్, ఎమ్మార్పిఎస్ మండల నాయకులు ప్రభుదాస్, తదితర ఎమ్మార్పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

# గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

**వరంగల్ క్రైమ్, ఆగస్టు 10, ప్రభాతవార్త :**



వరంగల్ బస్టాండ్ సమీపంలో గంజాయి అమ్ముతున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఇంటేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ శివకుమార్ తెలిపారు. శనివారం ఆయన వివరాలు వెల్లడిస్తూ హనుమకొండకు చెందిన గాదే శ్రీనివాస్ అనే వ్యక్తి ఇంట్లో ఆర్థిక పరిస్థితులు బాగాలేక పోయేసరికి సులభంగా డబ్బులు ఎలాగైనా సంపాదించాలని గంజాయి అమ్మి డబ్బులు సంపాదించాలని నిశ్చయించుకొని ఒరిస్సా సీఏరులోకి దగ్గర గంజాయి కొని శనివారం వరంగల్ బస్టాండన దగ్గర అమ్మడానికి ప్రయత్నం చేస్తుండగా పోలీసులను చూసి అతను పారిపోతుందగా పట్టుకొని అతని వద్ద ఉన్న 33,250 రూపాయల విలువ గల 1350 గ్రాముల గంజాయిని స్వాధీనపరుచుకొని ఎస్సై ఇంతజార్గంజ్ వెంకన్న అతన్ని రిమాండ్‌కు తరలించడం జరిగిందని తెలిపారు. నగరంలో ఎవరైనా గంజాయి రవాణా చేసిన, అమ్మిన మరియు గంజాయి సేవించిన కూడాచట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఊరి భాగు కోసం అంగన్వాడీ టీచర్లు, మహిళా సంఘాలు



**ప్రభాతవార్త, ఎల్కతుర్తి:**

మండల పరిధిలోని వివిధ గ్రామాలలో దోమల నివారణకై గ్రామస్తులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాల నాయకులు ఆధ్వర్యంలో వాటర్ ట్యాంకులలో నీటి గుంతలు లేకుండా పూడ్చి వేస్తూ డ్రమ్ములో ఉన్న నీటిని తొలగించే కార్యక్రమాలు చేపడుతున్న క్రమంలో ముందున్నట్లు వారితోపాటు మండల కేంద్రంలో గ్రామ కార్యదర్శి కారోబార్ సిబ్బంది చేస్తున్న ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులు మంచి కార్యక్రమాన్ని చేస్తున్నట్లు వారు తెలియజేస్తున్నారు. అదేవిధంగా నీటి గుంతలు లేకుండా చూడడం ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకొని దోమల నివారణకై చేపట్టాలని ఈ సందర్భంగా వారు అన్నారు. దోమలు లేని గ్రామాలుగా ఉండాలని ఎంపీడీవో ఎన్.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు వారు ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఉపాధ్యాయుల సమస్య పరిష్కారంలో యుటిఎఫ్ అగ్రగామి

## ఘనంగా యుటిఎఫ్ 50వ ఆవిర్భావ దినోత్సవం

**హనుమకొండ, ఆగస్టు 10, ప్రభాతవార్త :**



విద్యారంగ సమస్యలు, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) అగ్రస్థానం అని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆఇట్ కమిటీ సభ్యుడు ఆవారి శ్రీనివాస్ అన్నారు. శనివారం టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో యుటిఎఫ్ ఏర్పడి నేటికీ 50 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని యూటిఎఫ్ ఉద్యమ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఆవారి శ్రీనివాస్ మాట్లాడుతూ 1974 ఆగస్టు 10వ తారీఖున అధ్యయనం, అధ్యాపనం, సామాజీక స్పృహ లక్ష్యాలుగా యుటిఎఫ్ ఆవిర్భవించదని, ఆనాటి నుండి నేటి వరకు అనేక ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం చేసిందని అనేక జీవోలు సాధించిందని అన్నారు. రాష్ట్రంలో ఐక్య ఉద్యమాలు నిర్వహించి విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం చేసిన ఘనత యుటిఎఫ్‌కే దక్కుతుందని అన్నారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు బద్దంవెంకటరెడ్డి మాట్లాడుతూ అప్రెంటిస్ రద్దు విషయంతో , అప్రెంటిస్ టీచర్లకు రెండు నోషనల్ ఇక్రిమెంట్ల సాధనలో 2009లో ఉపాధ్యాయులకు మెరుగైన పిఆర్సి రావడానికి, ఉపాధ్యాయులకు భారీగా బదిలీలు, పదోన్నతలు సాధించడంలో ఇంకా అనేక సమస్యల పరిష్కారంలో యూటీఎఫ్ ది క్రీయాశీలక పాత్ర అని అన్నారు. అటు ఆధ్రప్రదేశ్‌లో ఏపీ యుటిఎఫ్‌గా, తెలంగాణలో టిఎస్ యుటిఎఫ్‌గా ఏర్పాడి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని అన్నారు. ఇంకా ఈ సమావేశంఓ టెస్‌యుటిఎఫ్ హనుమకొండ వరంగల్ జిల్లాల ప్రధాన కార్యదర్శులు పెండం రాజు, సుజన్ ప్రసాద్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు మేకిరి దామోదర్, జిల్లా కోశాధికారి డి.కిరణ్ కుమార్, రఉఫ్, జిల్లా కార్యదర్శులు గుండు కర్ణాకర్, కే.మోజేస్, టీవీ సత్యనారాయణ, పాక శ్రీనివాస్, భాస్కర్‌రావు, ఎస్. ఎస్.శ్రీనివాస్ తదితరలు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన కార్పొరేటర్ రాజు

**హనుమకొండ ఎడ్యుకేషన్, ఆగస్టు 10, ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన వనమహోత్సవం కార్యాక్రమాన్ని శనివారం న్యూశాయంపేట కోట చెరువు వద్ద గ్రేటర్ వరంగల్ 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు ప్రారంభించారు. గ్రేటర్ వరంగల్ డిఈ రమేష్‌తో కలిసి పలు రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటాడం ప్రధానముకాదని నాటిన మొక్కల పెంపకంపై ప్రతి ఒక్కరు భాగస్వాములై నాటిన మొక్కలను కాపాడుకునే విధంగా చూసుకోవాలని ప్రజలు విధిగా మొక్కలు నాటి పర్యావరనాన్నికాపాడులని కారొపరేటర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయము అందించిన తంగళ్ళపల్లి రమేష్

**ప్రభాతవార్త, ఎల్కతుర్తి:**

మండలంలోని గోపాల్పూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యముతో మృతి చెందిన శేఖరయ్య భార్య సౌందరయ్య మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పొన్నం యువసేన అధ్యక్షులు తంగళ్ళపల్లి రమేష్ పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేసి, ఆర్థిక సహాయం కింద 50 కిలోల బియ్యంతో, ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరుపేదలను చేరదీసి ఆర్థిక సహాయం చెయ్యడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ విలేజ్ ప్రెసిడెంట్ తాళ్ల తిరుపతి, కిసాన్ సెల్ అధ్యక్షులు పెండ్యాల తిరుపతి, సిపిఐ నాయకులు మనోహర్, శ్రీపతి మణికిరణ్, మారుపాక సందీప్, మాముసూరు కళ్యాణ్, జనగాని ప్రణీత్, సంపత్, శ్రీనివాస్, హరీష్, కుమారస్వామి, అఖిల్, మనోజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు క్రీడల పోటీలు

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని క్రీడలపోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులకు, పాత్రికేయులకు క్రీడలపోటీలు మండల, జిల్లాస్థాయిలలో నిర్వహిస్తున్నందున అందరూ ఉత్సాహంగా పాల్గొని పండుగ వాతావరణం కల్పించాలన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన వారు జిల్లాస్థాయిలో పాల్గొనవచ్చునని తెలిపారు. ఈనెల 12, 13తేదీలలో మండలస్థాయి ఉద్యోగులకు పాత్రికేయులకు క్రీడలు నిర్వహిస్తున్నామని, గెలుపొందిన వారు 14వ తేదీ ఉదయం 8గంటలకు జనగామలోని మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి క్రీడలలో పాల్గొనవచ్చునన్నారు. మహిళలకు టగ్గాఫ్ వార్,లెమన్ స్పూన్, మ్యూజికల్‌చైర్, 100మీటర్ల స్పీడ్ వాకింగ్, కబడ్డీ, చెస్ వంటివి నిర్వహించనున్నామని, పురుషులకు క్రికెట్, వాలీబాల్, టగ్గాఫ్ వార్, లాంగ్‌జంప్, 100మీటర్ల పరుగుపందెంతోపాటు కబడ్డీ క్రీడలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జిల్లాస్థాయిలో 12వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంట నుంచి జిల్లాస్థాయి అధికారులకు, ఉద్యోగులకు పాత్రికేయులకు క్రీడా పోటీలు ఉంటాయని మహిళలకు పైన పేర్కొన్న విధగా క్రీడాపోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పురుషులకు కూడా పైన పేర్కొన్న విధంగా క్రీడా పోటీలతోపాటు అదనంగా బ్యాడ్మింటన్ క్రీడను చేర్చడం జరిగిందని తెలిపారు. 13న ఉదయం 10గంటలకు మినీస్టేడియంలో క్రికెట్ క్రీడా పోటీలకు ఐడీఓసీ స్టాప్, జనగామ డివిజన్ లెవల్ స్టాఫ్, స్టేషన్‌ఘన్‌పూర్ డివిజనల్ లెవల్‌స్టాప్, పోలీసువాఖతోపాటు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ పాత్రికేయులు తమ పేర్లను జిల్లా, యువజన క్రీడల శాఖ అధికారి వెంకట్‌రెడ్డికి ఇవ్వాల్సిందిగా సూచించారు. మండలస్థాయిలో ఎంపీడీవోల



ఆధ్వర్యంలో, జిల్లాస్థాయిలో జిల్లా అధికారుల ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించి అనంతరం గెలుపొంది ప్రథమస్థానం సాధించిన విజేతలకు ఆగస్టు 15వ తేదీన నిర్వహిస్తున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథులచే బహుమతుల ప్రధానోత్సవం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, పాత్రికేయులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# తీవ్ర సంక్షోభంలో రైస్ మిల్లర్లు

### రైస్ ఏజ్‌ని నిర్ధారించేదే ఎంఐటి టెస్ట్

### ఎంఐటి టెస్ట్‌లో శాస్త్రీయత లోపించిందా?

### జిల్లాలో సిఎంఆర్ బియ్యంతో మిల్లర్లకు తలనొప్పి

### నష్టాల బాటలో ములుగు జిల్లా రైస్ మిల్లర్లు

**ములుగు, జూలై 4, ప్రభాతవార్త :**

ఎఫ్‌సిఐ, సిఎస్‌సి లు పెడుతున్న కొర్రీల కారణంగా రైస్ మిల్లర్లు తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారు. రైస్ ఏజ్‌ని నిర్ధారించేందుకు చేపట్టే ఎంఐటి పరీక్షలో శాస్త్రీయత లోపించిందా ? అంటే అది నిజమేనని పలువురు రైస్ మిల్లర్లు అంటున్నారు. ములుగు జిల్లాలో సిఎంఆర్ బియ్యం ఎంఐటి టెస్ట్ లో తరుచు పసుపు రంగులోకి మారడంతో బియ్యం మంచివి కాదని ఎఫ్‌సిఐ, సిఎస్‌సి వారు రిజెక్ట్ చేస్తున్నారు. దీనితో రైస్ మిల్లర్స్ తీవ్ర స్థాయిలో నష్టపోతున్నారు. ఒక్క బండి బియ్యం రిజెక్ట్ అయితే సుమారు 90 వేల రూపాయలు నష్టపోవాల్సి వస్తుంది. గత కొద్ది నెలలుగా ములుగు జిల్లాలో సిఎంఆర్ బియ్యం ఎంఐటి టెస్ట్‌లో పాస్ కాకపోవడంతో మిల్లర్లు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. గత ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు సరఫరా చేయగా, మిల్లింగ్ చేయుటకు సకాలంలో అనుమతులు ఇవ్వకపోవడంతో మిల్లర్లకు శాపంగా మారింది. డిసెంబర్ నెలలో మిల్లింగ్ చేయాల్సి ఉండగా మార్చి నెలలో మిల్లింగ్ చేయుటకు అనుమతి ఇచ్చారు. ఆ సమయంలో బీహార్ హమాలీలు అందుబాటులో ఉండరు. హోలీ పండుగ వారికి అతిపెద్ద పండుగ అవడంతో హమాలీల కొరత తీవ్రంగా ఏర్పడింది. దీనితో ఎండల కారణంగా సుమారు 50 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండటంతో నూక శాతం పెరిగింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్వింటాలు ధాన్యం మరడిస్తే 67 కిలోల బియ్యం రావాలి, కాని 55 కిలోల బియ్యం మాత్రమే రావడంతో క్వింటాలు ధాన్యానికి 12 కిలోల బియ్యం తక్కువగా వస్తున్నాయి. తక్కువ వచ్చిన బియ్యంకు సమానంగా బియ్యం కొనుగోలు చేసి కలుపాల్సి వస్తుండటంతో మిల్లర్లు తలపట్టుకుంటున్నారు. అన్నీ సరిచేసి ఎఫ్‌సిఐకి బియ్యం బండి పంపితే ఎంఐటి పరీక్షలో బియ్యం పాస్ కాకపోవడంతో రిజెక్ట్ అయితున్నావి. మొత్తం ధాన్యంలో అటో ఇటో 62 శాతం ధాన్యం బియ్యంగా మార్చి ఎఫ్‌సిఐకి పెట్టారు. మిగిలిన ధాన్యం మిల్లింగ్ చేయలేమని జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్. మహేందర్ జీకి వినతిపత్రం ద్వారా తెలియజేశారు. ఒక దశలో ఏకంగా జిల్లాలోని మిల్లర్లు సిఎంఆర్ ధాన్యం మిల్లింగ్ పూర్తిగా నిలిపివేశారు. ఎఫ్‌సిఐ కి కాకుండా సివిల్ సప్లై



కార్పోరేషన్‌కు సరఫరా చేసేలా అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం 19 శాతం ధాన్యం సిఎంఆర్ బియ్యం సిఎస్‌సి తీసుకునేందుకు ఒప్పుకుంది. ఈ క్రమంలో జిల్లాలోని మిల్లర్లు ఆనందం వ్యక్తం చేసిన తరుణంలో మిట్ పరీక్ష మళ్లీ శాపంగా మారింది. ఎప్‌సిఐ తరహాలోనే సిఎస్‌సి కూడా ఎంఐటి టెస్ట్ నిర్వహిస్తూ బియ్యం లారీలను రిజెక్ట్ చేస్తుండటంతో మిల్లర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సివిల్ సప్లై టెక్నికల్ వింగ్ అధికారులు ఏకంగా ములుగు జిల్లాకు వచ్చి సిఎంఆర్ ధాన్యంను స్పాట్‌లోనే ఎంఐటి పరీక్ష చేయగా అప్పుడు కూడా ఎంఐటి టెస్ట్‌లో పాస్ కాకపోవడంతో తప్పు ఎవరిది మిల్లర్లదా మిట్ పరీక్ష శాస్త్రీయత లోపించడమా అనేది ప్రశ్నార్థకంగా మారింది. మిల్లింగ్ చేయడంలో అధికారులు ఆలస్యంగా అనుమతి ఇవ్వడంతోనే ఈ దుస్తితి వచ్చిందని రైస్ మిల్లర్ల అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు సతీష్ కుమార్ కాట్రగడ్డ అన్నారు.

**మిట్ పరీక్షతో సంబంధం లేకుండా బియ్యం కొనుగోలు చేయాలి...**

ఎంఐటి పరీక్షతో సంబంధం లేకుండానే సిఎంఆర్ బియ్యం కొనుగోలు చేయాలని అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సతీష్ కుమార్ కాట్రగడ్డ సంబంధిత అధికారులను కోరారు. ఎంఐటి పరీక్షలో శాస్త్రీయత లోపించిందని, మిల్లర్ల తప్పు ఏ మాత్రం లేదని ఆయన తెలిపారు. సిఎంఆర్ ధాన్యం ఆలస్యంగా మిల్లింగ్ చేయడమే ఇందుకు ప్రధాన కారణమని ఆయన తెలిపారు. డిసెంబర్‌లో మిల్లింగ్ చేయాల్సిన ధాన్యం నాణ్యతా ప్రమాణాలు లోపించడం, తేమ శాతం ఒక కారణమైతే, ధాన్యం సేకరించి సుమారు 9 నెలలు గడుస్తున్నందున ఖచ్చితంగా ఎంఐటి పరీక్షలో విఫలమయ్యే పరిస్థితే ఉంటుందని రైస్ మిల్లర్లు పేర్కొంటున్నారు. పరిస్థితులు ఇలాగే ఉంటే రోజులు గడిచిన కొద్దీ ధాన్యం తడిచి ఎందుకు పనికి రాకుండా పోతుందని మిల్లర్లు తెలిపారు. ఎంఐటి టెస్ట్ టెక్నికల్ వింగ్ ప్రత్యక్షంగా చేసి చూశారు కాట్టి అధికారులు ఆలోచించి ఎంఐటి పరీక్షతో పనిలేకుండా సిఎంఆర్ బియ్యం తీసుకోవాలని వారు కోరుతున్నారు. లేకుంటే మిల్లర్లు నష్టపోయి రానున్న రోజుల్లో రైస్ మిల్లులు మూతపడి పోయే దుస్తితి నెలకొంటుందని, దీనితో రైతులు ఇబ్బందులు ఎదుర్కోవడమే గాక ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అసోసియేషన్ అధ్యక్షులు సతీస్ కుమార్ కాట్రగడ్డ తెలిపారు.





# అడవి బిడ్డలకు అరుదైన వైద్యం

### అందుబాటులోకి కంటైనర్ వైద్య సేవలు

### మురిసిపోతున్న ఐదు గ్రామాల ఆదివాసీలు

### అడవి గ్రామాల ప్రజలకు అందుబాటులోకి పోచాపురం సబ్ సెంటర్

### సబ్ సెంటర్ నిర్వహణను తనిఖీ చేసి అభినందించిన డిఎంఅండ్ హెచ్‌వో

### గర్భిణీ మహిళలు, జ్వర పీడితులకు వైద్య సేవలు





**మేడారం, ఆగస్టు 10, ప్రభాతవార్త:**

అడవిలో నివశిస్తూ వైద్యం అందక ఇబ్బందులు పడుతున్న గిరిజనులకు వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చారు. మండల కేంద్రానికి దూరంగా విసిర పారేసిటనట్లుగా గిరిజనలుంటున్నారు. దట్టమైన అడవిలో గుట్టలమధ్యన వాగులు దాటితేనే కాని వైద్యం చేసే వీలు ఉండదు. అలాంటిది దశాబ్దాల కాలంగా గిరిజనులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, ప్రాణాంతకమైన వాధ్యులతో ప్రాణాలు కోల్పోతుండగా పట్టించుకునే వారే కరువయ్యారు. ఈ క్రమంలో స్త్రీ,శిశు సంక్షేమశాఖ, పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి సీతక్క గిరిజనులకు ఇచ్చిన హామీని అమలు చేసేందుకు పోచాపురంలో ఆధునిక టెక్నాలజీతో కంటైనర్ హస్పిటల్‌ను నెలకొల్పారు. లక్షలాది రూపాయలతో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ఈ కంటైనర్ ఆస్పత్రి అరుదైన వైద్యాన్ని అందిస్తుంది. మండల కేంద్రానికి 50.కి మీటర్ల దూరంలో ఉన్న పోచాపురం గుట్టపై కంటైనర్ ఆస్పత్రిని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ప్రబలుతున్న సీజనల్ వాధుల వల్ల, డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంత జర్వాల వల్ల గిరిజనులకు వైద్యం అందిస్తున్నారు. అంతే కాకుండా పోచాపురం పరిధిలోని బంధాల, బొల్లెపల్లి, అల్లిగూడెం, నర్సాపురం, లింగాల ఈ ఐదు గ్రామాల గిరిజనులకు వైద్యం అందుబాటులో నిలిచింది. శనివారం జిల్లా వైద్యాధికారి అలెం అప్పయ్య సందర్శించారు. ఆస్పత్రిలో గర్భిణీ మహిళలకు అందుతున్న వైద్య సేవలను , జ్వర పీడీతులకు అందుతున్న వైద్యాన్ని పరిశీలించారు. ఇద్దరు డాక్టర్లు, ఇద్దరు ఎఎన్‌ఎంలు, ఒక స్టాఫ్ నర్సు, ముగ్గురు ఆశా వర్కర్లు గిరిజనులకు చేస్తున్న సేవలను చూసి అభినందిం చారు. ఆస్పత్రిలో పొందుతున్న గిరిజనుల వవద్దకు వెల్లి వైద్యం ఏ విధంగా అందుతుందని అడిగారు. మంత్రి సీతక్క చేసిన కృషిన మరువలేమని, ఈ ఆస్పత్రి ద్వారా మాకు రోగాలు నయమవుతున్నాయని తెలిపారు.

## కాళోజి కళాక్షేత్రం పనుల పురోగతిని పరిశీలించిన కూడా వైస్ చైర్మన్ అశ్విని తానాజీ వాకడే

**ప్రభాతవార్త- బాలసముద్రం:**

కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనుల్లో వేగం పెంచి నిర్ధేశిత గడువులోగా పూర్తి చేయాలని కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కూడా) వైస్ చైర్మన్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శనివారం ఆమె కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ కళాక్షేత్రం నిర్మాణం పూర్తయినదని, ఫీనిషింగ్ పనులు త్వరితగతిన చేపట్టి ఆగస్టు 20లోగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూడా సీపీవో అజిత్‌రెడ్డి, ఈఈబీం రావ్ తదితరులు పాల్గొన్నారు.

